జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 7 సంచిక 61 | హైదరాబాద్, మే 17 బుధవారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

# నేడు బీఆర్ఎస్ ఎల్పీ సమావేశం..

## దశాబ్ది ఉత్సవాలపై దిశానిర్దేశం చేయనున్న సీఎం కేసీఆర్




హైదరాబాద్ : బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ అధ్యక్షతన బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ ఎల్పీ సమావేశం జరుగనున్నది. బీఆర్ఎస్ లెజిస్లేటివ్, పార్లమెంటరీ పార్టీ సభ్యులు పాల్గొనే ఈ సమావేశంలో జూన్ 2 నుంచి 21 రోజుల పాటు నిర్వహించే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలపై సీఎం కేసీఆర్ ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేయనున్నారు. సీఎం కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం వివిధ రంగాల్లో సాధించిన ప్రగతిపై తెలంగాణ ఆవిర్భావానికి ముందు.. తరువాత రాష్ట్రం సాధించిన ప్రగతిని ఆవిష్కరించనున్నారు. ఈ నెల 13న జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో 21 రోజుల్లో నిర్వహించే కార్యక్రమాలపై సీఎం కేసీఆర్ ఉన్నతాధికారులకు మార్గనిర్దేశనం చేసిన సంగతి తెలిసిందే. ఈ ఉత్సవాల నిర్వహణలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులుగా పోషించాల్సిన పాత్రపై బుధవారం జరిగే సమావేశంలో దిశానిర్దేశం చేస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి. టీఆర్ఎస్ ఆవిర్భవించిన తరువాత కరీంనగర్ బహిరంగ సభ (సింహగర్జన రోజు-మే 17, 2001న) జరిగిన రోజు బీఆర్ఎస్ పార్టీగా రూపాంతరం చెందిన తరువాత అదే రోజు తెలంగాణ భవన్‌లో పార్టీ ప్రజాప్రతినిధుల సమావేశం నిర్వహించడం విశేషం. దశాబ్ది ఉత్సవాల నిర్వహణతోపాటు ఇతర అంశాలపై సీఎం కేసీఆర్ దిశానిర్దేశం చేయనున్నట్టు సమాచారం. ఈ సమావేశానికి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ చైర్మన్లు హాజరకావాలని పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశించారు.

**రేపు తెలంగాణ కేబినెట్ భేటీ**



మే18వ తేదీన తెలంగాణ కేబినెట్ సమావేశం జరగనుంది. తెలంగాణ నూతన సచివాలయంలో గురువారం మధ్యాహ్నం 3 గంటలకు ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన మంత్రివర్గం సమావేశం కానుంది. మంత్రులతో పాటు పలువురు ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరు కానున్నారు. కొత్త సచివాలయంలో తొలి కేబినెట్ సమావేశం ఇదే. ఈ కేబినెట్ సమావేశంలో వలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# కర్ణాటక సీఎం అభ్యర్థిపై ఉత్కంఠ..

## ఖర్గే ముందు సిద్ధరామయ్య కీలక ప్రతిపాదనలు



కర్ణాటక : సీఎం అభ్యర్థిపై ఉత్కంఠ కొనసాగుతోంది. సీఎం పీఠం కోసం మాజీ సీఎం సిద్ధరామయ్య, కేపీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్‌మధ్య తీవ్ర పోటీ నెలకొనడంతో ఎవరికి పట్టం కట్టాలనే అంశంపై కాంగ్రెస్ హైకమాండ్ ఆలోచనలో పడింది. ఈ క్రమంలో ఢిల్లీ వెళ్లిన ఇద్దరు నేతలూ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో ఆయన నివాసంలో భేటీ అయ్యారు. వారితో చర్చించిన ఖర్గే..అనంతరం సోనియా, రాహుల్ గాంధీతో చర్చించి తుది నిర్ణయం తీసుకోనున్నారు. దీంతో సీఎం ఎవరనే నిర్ణయం బుధవారం వెలువడే అవకాశం ఉన్నట్టు సమాచారం. అయితే, సీఎం పేరును బెంగళూరులోనే ప్రకటించే అవకాశం ఉంది.

**ఖర్గే ముందు సిద్ధరామయ్య కీలక ప్రతిపాదనలు**

మల్లికార్జున్ ఖర్గేతో భేటీ అయిన సిద్ధరామయ్య ఆయన ముందు పలు ప్రతిపాదనలు చేసినట్లుగా తెలుస్తోంది. సీఎం పదవిని రెండున్నర ఏళ్లు విభజిస్తే తొలుత సీఎం పదవిని తనకే ఇవ్వాలని కోరినట్లుగా తెలుస్తోంది. ఇవే తనకు చివరి ఎన్నికలని, మెజార్టీ ఎమ్మెల్యేలు సైతం తానే సీఎం కావాలని కోరుకుంటున్నట్లుగా చెప్పారు. ఎమ్మెల్యేల నిర్ణయాన్ని అధిష్టానం గౌరవించాలని సిద్ధరామయ్య కోరినట్లు సమాచారం

**రాహుల్ మద్దతు కూడా సిద్ధరామయ్యకే.. !**

సీఎం ఎంపిక విషయంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నివాసంలో కీలక సమావేశం జరిగింది. ఈ భేటీలో రాహుల్ గాంధీ, ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ సహా కర్ణాటక నుంచి కొందరు కాంగ్రెస్ నూతన ఎమ్మెల్యేలు, నేతలు కూడా పాల్గొన్నారు. సిద్ధరామయ్యనే ముఖ్యమంత్రిగా ఎన్నుకుంటే బాగుంటుందని రాహుల్, కేసీ వేణుగోపాల్ అభిప్రాయం వ్యక్తం చేసినట్లు ఏఐసీసీ వర్గాలు వెల్లడించాయి.


**136 సీట్లతో అధికారం**

మే 10న జరిగిన కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పూర్తి మెజార్టీ సాధించి అధికారాన్ని చేజిక్కించుకుంది. ఈ ఎన్నికల్లో ఏకంగా 136 స్థానాల్లో కాంగ్రెస్ పాగా వేసింది. గత ఎన్నికల్లో 80 స్థానాలకు పరిమితమైన కాంగ్రెస్ ఈసారి అదనంగా మరో 56 స్థానాలను గెలుచుకుంది. సిద్ధరామయ్య, శివకుమార్ ల ద్వయం, కృషి, రాహుల్ జోడో యాత్ర ప్రభావం, ప్రియాంకగాంధీ ప్రచారం ఈ పార్టీ విజయానికి కారణాలు అయ్యాయి.

## టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజ్.. మరో ముగ్గురు అరెస్ట్

హైదరాబాద్ :రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేసులో సిట్ అధి కారులు వేగం పెంచారు. వరుస అరెస్టులు చేస్తూ.. నిందితులను కస్టడీలోకి తీసుకుని విచారణ జరు పుతున్నారు. తాజాగా ఈ కేసులో మరో ముగ్గురిని అరెస్ట్ చేశారు. క్రాంతి, రవితేజ, శశిధర్‌లను అదుపులోకి తీసుకున్నారు. ఏఈఈ ప్రశ్నపత్రాన్ని మురళీధర్ వద్ద క్రాంతి, శశిధర్ కొనుగోలు చేశారు. అలాగే డీఏవో ప్రశ్నపత్రాన్ని సాయిలౌకిక్ వద్ద రవితేజ కొనుగో లు చేశారు. వీరిని ఆరెస్ట్ చేసిన అధికారులు అనంతరం నాంపల్లి కోర్టులో హాజరుపరిచారు. దీంతో ఇప్పటికీ మొత్తం ఈ కేసులో అరె స్టు అయిన వారి సంఖ్య 30కు చే రింది. ప్రశ్నాపత్రాల లీకేజీ కేసులో అనుకున్నంత వేగంగా దర్యాప్తు జరుగుతున్నట్టుగా అనిపించటం లేదని హైకోర్టు వ్యాఖ్యలు చేసినప్ప టి నుంచి సిట్‌అధికారులు దూకుడును పెంచారు.

# 20న ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవం



హైదరాబాద్, మే 15 : ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 20న సాయంత్రం 5 గంటలకు కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు(కేపీహెచ్‌బీ)లోని క్త్మెతలాపూర్ మైదానంలో ఎన్టీఆర్‌పై ప్రత్యేకంగా రూపొందించిన శకపురుషుడు సావనీర్ ప్రత్యేక సంచిక, 'జయహో ఎన్టీఆర్' వెబ్‌సైట్‌ల ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఎన్టీఆర్ సావనీర్ కమిటీ ఛైర్మన్ టీడీ జనార్దన్ తెలిపారు. ఈ నెల 20న హైదరాబాదులో నిర్వహించే ఎన్టీఆర్ శతజయంతి రెండో ఉత్సవానికి ఎన్టీఆర్ కుటుంబానికి సంబంధించి అన్ని తరాలవారిని(మనుమలు, మనుమరాళ్ల వరకు) ఆహ్వానిస్తున్నామని చెప్పారు. సినీరంగంతో పాటు టీడీపీ కుటుంబసభ్యులు కూడా ఈ కార్యక్రమానికి హాజరవుతారన్నారు. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్ కుమారులు నందమూరి బాలకృష్ణ, రామకృష్ణ సహకారంతో సోమవారం దగ్గుబాటి వెంకటేశ్వరరావు, పురం?ధేశ్వరి, జూనియర్ ఎన్టీఆర్, జయకృష్ణ, మోహనకృష్ణ, గారపాటి లోకేశ్వరి, కంఠంనేని ఉమా్శ్రీనివాస్ ప్రసాద్, కళ్యాణ్ చక్రవర్తి, కళ్యాణ్‌రామ్, కాట్రగడ్డ రుక్మాంగదరావు (ఎన్టీఆర్ బావమరిది)తో పాటు ఇతర కుటుంబసభ్యులను కలిసి ఆహ్వానపత్రాలు అందించామని ఆయన పేర్కొన్నారు.

**ఏ మాత్రం అవకాశమున్నా వస్తా: జూ. ఎన్టీఆర్**

ఈ నెల 20న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న ఎన్టీ రామారావు శత జయంతి సభకు సినీ హీరో, జూనియర్ ఎన్టీఆర్‌ను టీడీపీ టీం ఆహ్వానించింది. "మీరు 20న ఈ సభ పెట్టారు. అదే రోజు నా పుట్టిన రోజు. ఆ రోజు మాల్దీవుల్లో గడపాలని మొత్తం 20 కుటుంబాల నుంచి అందరం ప్లాన్ చేసుకున్నాం. ఇప్పటికే అన్నీ బుక్ చేసేసుకొన్నాం. ఈ షెడ్యూల్ మార్చుకొనే అవకాశం ఏ మాత్రం ఉన్నా సభకు వస్తా. కుదరకపోతే ఏమీ అనుకోవద్దు" అని సభ నిర్వాహకులను జూనియర్ ఎన్టీఆర్ కోరారు. శత జయంతి కమిటీ ఎన్టీఆర్ స్మృతులను కాపాడటానికి చేస్తున్న కృషిని తెలుసుకొని నిర్వాహకులనను అభినందించారు.

## పాలమూరు-రంగారెడ్డికి నీళ్లు ఇవ్వాలని ప్రభుత్వానికి లేదు : భట్టి విక్రమార్క



హైదరాబాద్ :రంగారెడ్డి జిల్లా చౌదర్ గూడెం మండలం గుంజల్ పహాడ్ గ్రామంలో మంగళ వారం భట్టి విక్రమార్క పాదయాత్ర సాగింది. రంగారెడ్డి జిల్లాలో పూర్తి చేసుకున్న సీఎల్పీ నేత భట్టి పాదయాత్ర మహబూబ్ నగర్ జిల్లాలోకి ఎంటరైంది.


**ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు**

పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్టు పై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. ప్రాజెక్టు పేరుతో పాలమూరు ప్రజలను మభ్యపెట్టి బీఆర్ఎస్ ప్రభుత్వం కమిషన్లు దండుకొంటుందని ఆరోపించారు. ప్రాజెక్టును కేసీఆర్ ఏటీఎం లాగా వాడుకుంటున్నారన్నారని విమర్శించారు. గతంలో పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ను సందర్శించడానికి వెళుతున్న కాంగ్రెస్ నాయకులను ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్నించారు భట్టి విక్రమార్క.


**రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వరా ?**

రైతులకు ఇన్పుట్ సబ్సిడీలను ఇవ్వకుండా ఎకరానికి 5వేల రూపాయిలు ఇవ్వటం వల్ల ప్రయోజనం లేదన్నారు సీఎల్పీ నేత. పెరిగిన ధరలకు రైతుబంధు ఏ మాత్రం ఊరట కలిగించదన్నారు. ముఖ్యమంత్రికి చేతనైతే కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా తేల్చాలని డిమాండ్ చేశారు. 2024 లోపల రంగారెడ్డి పాలమూరు ప్రాజెక్ట్ ను పూర్తి చేయాలని భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు.

## కేంద్రమంత్రి గడ్కరీకి మరోసారి బెదిరింపు ఫోన్ కాల్



ఢిల్లీ : కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి, బీజేపీ సీనియర్ నేత నితిన్ గడ్కరీకి మరోసారి బెదిరింపు ఫోన్‌కాల్ వచ్చింది. ఢిల్లీలోని మోతీలాల్ నెహ్రూ రోడ్‌లో ఉన్న ఆయన అధికారిక నివాసానికి సోమవారం (మే 15న) అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. దీనిపై ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కేంద్రమంత్రి కార్యాలయానికి వచ్చిన బెదిరింపు ఫోన్ కాల్ వివరాలనుసేకరిస్తున్నామని, త్వరలోనే నిందితుడిని అరెస్ట్ చేస్తామని పోలీసు అధికారులు చెబుతున్నారు. నిందితుడు ల్యాండ్‌లైన్ నంబర్ నుంచి ఫోన్ చేసినట్లు గుర్తించామన్నారు. గతంలో కూడా నాగ్‌పూర్‌లోని నితిన్ గడ్కరీ కార్యాలయానికి రెండుసార్లు బెదిరింపు ఫోన్ కాల్స్ వచ్చాయి. రూ.10 కోట్లు ఇవ్వకపోతే ఆయన ప్రాణాలకు హాని కలిగిస్తామంటూ జయేశ్ పుజారీ అనే వ్యక్తి ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడ్డాడు. దీనిపై జాతీయ దర్యాప్తు సంస్థ విచారణ జరిపి నిందితుడిపై ఉగ్రవాద నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసింది.



## తాటి చెట్లను నరికి వేస్తే చర్యలు తీసుకుంటాం: లక్సెట్టిపేట ఎక్సైజ్ ఎస్ఐ రాబర్ట్



జన్నారం, మే 16, ప్రజాపాలన: మండలంలోని గ్రామాలలో తాటి, ఈత చెట్లను నరికి వేస్తే సంబందిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని, లక్సెట్టిపేట ఎక్సైజ్ ఎస్ఐ రాబార్డ్ అన్నారు. మంగళవారం మండలంలోని జన్నారం గ్రామంలో ఇటీవల పొలం గట్టుపై ఉందని కూల్చివేసిన తాటి చెట్లను ఆయన పరిశీలించారు. ఆ కారణంగా తాటి చెట్లను నరికివేశారని జన్నారం గ్రామానికి చెందిన గీతా కార్మికులు చేసిన ఫిర్యాదు మేరకు సంఘటన స్థలంకు వెళ్లి పరిశీలించామని వీటిపై విచారణ జరుపుతామని తెలిపారు. ఒక వ్యక్తి తన సొంత అవసరాలకు తాటి చెట్టు కూల్చి వేయడం వలన ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. తాటి ఈత చెట్టు కూల్చివేయడం ద్వారా కులవృత్తిదారులు అయిన గౌడ కులస్తులు ఆర్థికంగా నష్టపోతారని అన్నారు తాటి ఈత చెట్టు కూల్చివేసేముందు ప్రభుత్వ అనుమతులు పొందలని కోరారు. ఈ కార్యక్రమంలో జన్నారం మండల గౌడ సంఘం అధ్యక్షుడు మూల బాస్కర్ గౌడ్, జన్నారం గ్రామ కమిటి గౌడ సంఘం అధ్యక్షుడు రాసమల్ల పాపాగౌడ్, జనరల్ సెక్రెటరి తనుగుల చిన్నాగౌడ్, గీతా కార్మికులు పాల్గొన్నారు.

## విత్తనాల రవాణా, విక్రయాలను అరికట్టాలి

**రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్రెడ్డి**



మంచిర్యాల బ్యూరో, మే 16, ప్రజాపాలన:రాష్ట్రంలో నకిలీ విత్తనాల రవాణా, విక్రయాలను అరికట్టి రైతుల సంక్షేమానికి కృషి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్లోని రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర డి.జి.పి. అంజనీకుమార్, రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్రావు, పోలీసు, వ్యవసాయ శాఖల ఉన్నతాధికారులతో కలిసి నకిలీ విత్తనాల నియంత్రణ, వరిధాన్యం కొనుగోలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ కొరకు ముందస్తు ప్రణాళికతో రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు అందే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తూ బడ్జెట్లో ఎక్కువ మొత్తాన్ని రైతుల సంక్షేమం, అభివృద్ధి కొరకు కేటాయిస్తుందని గుర్తు చేశారు. ప్రణాళికబద్ధంగా రైతులకు ఎరువులు, విత్తనాలు సకాలంలో అందించడంతో పంట దిగుబడి అధికంగా వచ్చి రైతుల అభ్యున్నతికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఖరీఫ్ సీజన్ కొరకు పంట సాగుకు అవసరమైన మేరకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్రంలోని విత్తన ఉత్పత్తి పరిశ్రమకు ఇబ్బంది కలుగకుండా, నకిలీ విత్తనాల రవాణా, విక్రయాల నియంత్రణపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కాలం చెల్లిన, నకిలీ విత్తనాలను విక్రయించకుండా పర్యవేక్షించాలని, నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై పి.డి. యాక్ట్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ జిల్లాలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనల మేరకు రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని, ఖరీఫ్ సీజన్ లో పంటల సాగు కొరకు అనుమతి పొంది ప్రభుత్వం గుర్తింపు కలిగిన విత్తన సంస్థల విత్తనాలు వినియోగించే విధంగా వ్యవసాయ, వ్యవసాయ విస్తరణ శాఖల అధికారుల సమన్వయంతో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి. సుధీర్ రామ్నాథ్ కేకన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కల్పన, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రేపు సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రపై నాటకం

**అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్న తాసిల్దార్**



జన్నారం, మే 16, ప్రజాపాలన: అభ్యుదయ ఆర్ట్ అకాడమీ సత్యశోధన హైదరాబాద్ వారిచే ఈనెల 18న మండల కేంద్రంలోని ఫ్లేట్స్ ప్రైవేట్ ఉన్నత పాఠశాలలో మహాత్మ జ్యోతి సావిత్రిబాయి పూలేపై నాటకం ఏర్పాటు చేయడం జరుగుతుందని తాసిల్దార్ కిషన్ అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా అభ్యుదయ ఆర్ట్ అకాడమీ సంబంధించిన వారు సత్యశోధన అనే నాటకం ప్రదర్శన చేస్తున్నారని పేర్కొన్నారు. అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. సత్యశోధన అనే నాటకం తెలంగాణలో కాకుండా తెలుగు రాష్ట్రాలలో మంచి ఆదరణ పొందుతుందని ప్రతి ఒక్కరు చూడవలసిన అవసరం ఉందన్నారు. సావిత్రిబాయి పూలే జీవిత విశేషాలు, సాధించిన పోరాటాలు, వారు కొనసాగించిన సామాజిక న్యాయ ఉద్యమాలు, ప్రదర్శించబడతాయని పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రజలు ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# 10వ వార్డు అభివృద్ధికి సహకరించండి

**వార్డు కౌన్సిలర్ ఆంగోతు దేవి రెడ్యానాయక్**



వికారాబాద్ బ్యూరో 16 మే ప్రజా పాలన : వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని పదవ వార్డుకు సంబంధించిన లక్ష్మీ నగర్ తండా, చెంచుపల్లి, అనంతగిరిపల్లి, గిరిగెట్ పల్లి, బలిజ గూడెం అభివృద్ధికి సహకరించాలని వార్డు కౌన్సిలర్ ఆంగోతు దేవి రెడ్యానాయక్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మీతో నేను కార్యక్రమంలో భాగంగా పదవ వార్డులోని పలు కాలనీలను స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యల తీవ్రతను పరిశీలించారు. పదవ వార్డులో ఎవరైనా మృత్యువాత పడితే వారిని దహన సంస్కారం చేయడానికి స్థలము లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్ష్మీ నగర్ తండా చెంచుపల్లి అనంతగిరిపల్లి మూడు కాలనీలకు సంబంధించిన ఒక్క స్మశాన వాటిక కూడా లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కాలనీలలో సీసీ రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ధ్వజమెత్తారు. మున్సిపల్ చైర్ పర్సన్ గానీ కమిషనర్ గాని ఇంతవరకు అభివృద్ధికి సరిపడ నిధులు కేటాయించకపోవడం పదవవార్డు పై సవతి తల్లి ప్రేమను చూపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదవ వార్డులో స్మశాన వాటిక నిర్మాణానికి పలుమార్లు ఎమ్మార్వో దృష్టికి తెచ్చామని పేర్కొన్నారు. ఎమ్మార్వో పదవ వార్డుకు సంబంధించిన లక్ష్మీ నగర్ తండా చెంచుపల్లి అనంతగిరిపల్లి లో స్మశాన వాటిక నిర్మించేందుకు స్థలము చూపిన ఇంతవరకు మోక్షం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్మశాన వాటిక కొరకు స్థలం కేటాయించడంలో ఆర్డీవో మీనమేషాలు లెక్కపెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అండర్ డ్రైనేజీ నిర్మాణం లేకపోవడంతో పలు ఇండ్ల నుండి వచ్చే మోరి నీళ్లన్నీ రోడ్డుమీద ప్రవహిస్తున్నాయని స్పష్టం చేశారు. మురికి నీళ్లలో నడవడానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ స్పందించి 10వ వార్డు అభివృద్ధికి పూర్తి ఆర్థిక సహకారం అందజేయాలని కోరారు.

## పలు కార్యక్రమంలో పాల్గొన్న జడ్పిటిసి చైర్మన్ లింగాల..



ఎర్రుపాలెం మే 16 మంగళవారం (ప్రజా పాలన ప్రతినిధి):మండలంలో పలు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్. తొలుత సఖునవీడు గ్రామంలోరాష్ట్ర రవాణా శాఖ మాత్యులు పువ్వాడ అజయ్ కుమార్ సిఫార్సులతో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు చొరవతో మంజూరైన 2,58,000/రూపాయల విలువ చేసి ఆరుగురు లబ్ధిదారులకు సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను కమల్ రాజు,మరియు ఎంపీపీ దేవరకొండ శిరీష చేతులు మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.అనంతరం బొగ్గుల ధర్మారెడ్డి మనవడు అన్నప్రాసన వేడుకకు పాల్గొని చిన్నారిని దీవించారు. అదే గ్రామానికి చెందిన ఎంపీటీసీ రామకోటయ్య సతీమణి మోకాలు ఆపరేషన్ చేయించుకోకు వారిని పరామర్శించి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు .తదనంతరం మొలుగుమాడ గ్రామంలో జంగా లాజర్ ,అస్వస్థతతో ఉండటం వలన వారి యోగక్షములు గురించి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ చావ రామకృష్ణ ,మండల అధ్యక్షులు పంభి.సాంబశివరావు, కార్యదర్శి వై శ్రీనివాస్ రెడ్డి,మహిళా మండలి అధ్యక్షురాలు పులి శిరీష , ఎర్రుపాలెం సర్పంచ్ మొగిలి అప్పారావు, ఎంపీటీసీ కిషోర్ బాబు ,దేవరకొండ రవి, వైస్ ఎంపీపీ రామకోటయ్య స్థానిక సర్పంచి భాస్కర్ రెడ్డి, మండల యువజన అధ్యక్షులు కొండేపాటి సాంబశివరావు, రైతుబంధు మండల అధ్యక్షులు బాల రాఘవరెడ్డి ,ఎంపీటీసీ సంక్రాంతి కృష్ణారావు, పురుషోత్తం రాజు ,కార్మిక విభాగ కార్యదర్శి ప్రవీణ్ ,కార్య నిర్వహణ కార్యదర్శి గొల్లపూడి యాకోబు, యువజన విభాగ కార్యదర్శి వెంకయ్య, మామునూరు గ్రామ కార్యదర్శి బాలాజీ ,ఆకుల నాగేశ్వరావు, జిల్లేపల్లి బాబురావు ,ఎస్సీ సెల్ అధ్యక్షులు భాస్కర్ ,మాజీ సర్పంచ్ పవన్ ,బాలరాజు ,ప్రకాష్ ,అప్పారావు, ప్రభాకర్, మండల కార్యదర్శి నరేందర్ రెడ్డి ,బొక్క నాగేశ్వరావు, అయ్యవారిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు ఈదురు కృష్ణారెడ్డి, కలసాని వెంకటనారాయణ ,నాయకులు కార్యకర్తలు విరివిగా పాల్గొన్నారు.

## ఎప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం: మల్ రెడ్డి రంగారెడ్డి





ఇబ్రహింపట్నం మే తేది 16ప్రజా పాలన ప్రతినిధి: మంచాల మండలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండల కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం స్థానిక రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం ముద్దుబిడ్డ టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి తో పాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి మరియు పలువురు రాష్ట్ర జిల్లా మండల నాయకులు స్థానిక ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డెంగ్యూ నివారణ అవగాహన ర్యాలీ




శంకరపట్నం మే 16 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం పురస్కరించుకొని వైద్యాధికారి డా.వేణుగోపాల్ ఆధ్వర్యంలో డెంగ్యూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. డెంగ్యూ వ్యాధి గురించి దీని నివారణ గురించి సిబ్బందికి అవగాహన కల్పించారు. ప్రజాలు పరిసరాలు పరిశుభ్రముగా ఉంచు కోవడం వలన ఇలాంటి వ్యాదులు రాకుండా నివరించుకోవచ్చు అని అయన తెలియజేసారు. ఇందులో ఆరోగ్య అవగాహనాదికారి అశోక్, ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## వరిధాన్యం కొనుగోలుపై మంత్రి కొప్పుల సమీక్ష సమావేశం



జగిత్యాల, మే 16 (ప్రజపాలన ప్రతినిధి): జగిత్యాల జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అధ్యక్షతనలో నిర్వహించిన వరి ధాన్యం కొనుగోలు అంశంపై సమీక్ష సమావేశంలో పాల్గొన్న కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు జగిత్యాల ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ జిల్లా జెడ్పీ ఛైర్పర్సన్ దావ వసంత జిల్లా కలెక్టర్ యాస్మీన్ భాషా జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్ లత డీసిఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి జెడ్పీ వైస్ చైర్మన్ హరిచరన్ రావు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## క్రీడాలతో మానసిక ఉల్లాసం





చేవెళ్ల మే 16, (ప్రజాపాలన):క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో ఉపయోగపడుతాయని ఎంపీడీవో ఇ. రాజ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని పామెన క్రీడా ప్రాంగణం లో చీఫ్ మినిస్టర్స్ కప్ 2023 క్రీడా పోటీలు రెండో రోజు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక దృఢత్వం పెంపొందుతుందన్నారు. విద్యార్థులు, యువకులు క్రీడల్లో పాల్గొనాలని తెలిపారు. వాలీబాల్ లో దామరగిద్ద జట్టు గెలుపొందగా, ఆలూరు జట్టు రన్నరప్ గా నిలిచింది. కబడ్డీలోపామెన జట్టు ప్రథమ స్థానంలో నిలవగా, ఆలూరు జట్టు కు రెండో స్థానం దక్కించుకుంది.షార్ట్ ఫుట్ లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో వినయ్ (చనువెల్లి), ప్రశాంత్ (ఆలూరు), ప్రభాకర్ (ఆలూరు), లాంగ్ జంప్ లో మొదటి స్థానంలో శ్రీధర్ (ఆలూరు), రెండో స్థానంలో శ్రీకాంత్ (ఆలూరు), మూడో స్థానంలో హరికృష్ణ (ఇబ్రహీంపల్లి) లు గెలుపొందారు.100 మీటర్ల పరుగు పందెంలో శ్రీకాంత్, శ్రీధర్, హరికృష్ణ లు వరుసగా ఫస్ట్, సెకండ్, థర్డ్ ప్లేస్ లలో నిలిచారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో విఠలేశ్వర్ జీ, పామెన సర్పంచ్ ఎ. మల్లారెడ్డి, కందవాడ పీఈటీ కె. శ్రీనివాస రావు , అఫ్రోజ్, సంజీవ్, పంచాయతీ కార్యదర్శులు, సీఆర్పీ శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Ph: 7660027682
SNEHA MACS Ltd
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
Regd.No. TS/DCO/HYD/MACS/2017/314Dt 30th May 2017
SNEHA GROUP OF ORGANISATIONS – SNEHA CLUB 22 YEARS CELEBRATIONS
మీ డిపాజిట్ 7 సం.కే రెట్టింపు (DOUBLE)
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ల కు చదువుకు, పెళ్లి కోసం కానుకగా
5 సం.ల ఫిక్స్ డ్ డిపాజిట్ పై 12% వడ్డీ
గత 20 సం.లు గా సమాజ మార్పు కోసం కంపెనీకి వచ్చే లాభాలను పేద ప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ SOCIAL ENGINEERING చేస్తున్నాం
H.No.6-2-19/3/12, 3rd Floor,DOULAT PLAZA, LAKDIKAPOOL, HYDERABAD,TELANGANA - 500 004
Email: snehamacsltd@gmail.com

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

బుధవారం 17, మే 2023

# అందరూ ఇందిర ఉపాసకులే!

భిన్నధ్రువాలుగా కన్పించే వారందరూ అచ్చంగా ఆ తరహా స్వభావాలను పుణికిపుచ్చుకుంటే ఆశ్చర్యం అనిపించదు. సహజంగానూ కన్పిస్తుంది. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ, ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోదీనే తీసుకుందాం. పైపైన చూస్తే ఇద్దరికీ ఎందులోనూ పోలిక ఉన్నట్లు కనిపించదు. ఇద్దరూ భిన్న ధ్రువాల్లాంటి పార్టీలకు చెందినవారు. తన తండ్రి నెహ్రూ సోషలిస్టు ఆలోచనల ప్రభావంతో కొంతకాలం వామపక్ష రాజకీయాల వైపు ఇందిర మొగ్గినట్లు చరిత్రను చూస్తే తెలుస్తుంది. ఆ మొగ్గులో రాజకీయ అవసరార్థం ఎంత? రాజకీయ ఆదర్శంగా దాన్ని స్వీకరించటంలో ఇందిర నిజాయితీ ఎంత? అనే ప్రశ్నలు ఎప్పటి నుంచో ఉన్నాయి. ఆదర్శం కంటే అవసరార్థం మోతాదే ఎక్కువని అనేక అధ్యయనాల్లో తేలింది. ఆదర్శం అనే మెరుగు లేకుండా ఏ రాజకీయమూ ఉండదు. ఉల్లి పొరల్లాగా రాజకీయాల చుట్టూ ఆదర్శాలు అతుక్కుని ఉంటాయి. ఒక్కో పొరని ఒలుచుకుంటూ వెళ్లితేనే అసలు ప్రయోజనాలు బయట పడతాయి. మోదీ విషయానికి వస్తే సోషలిజం పేరెత్తితే కస్సుబుస్సుమనే ఆరెస్సెస్ నేపథ్యం నుంచి ఆయన రాజకీయంగా ఎదిగారు. క్రిస్టియన్లు, ముస్లింలు, కమ్యూనిస్టులు దేశానికి పెద్ద శత్రువులని ఆరెస్సెస్ అగ్రనేత గోల్వాల్కర్ ఒకప్పుడు సూత్రీకరించారు. ప్రస్తుతం క్రిస్టియన్ల గురించి సంఘ్ పరివార్ నుంచి అంత కటువైన మాటలు రావటంలేదు. ముస్లింలు, కమ్యూనిస్టుల గురించి ఇప్పటికీ అభిప్రాయాల్లో పెద్ద మార్పులేదు. హిందూ సంస్కృతి ఆధారంగా జాతీయ వాదానికి ఒక రూపం ఇచ్చి ప్రపంచ పటంలో భారత్‌ని ప్రబల శక్తిగా మార్చటం ఆరెస్సెస్ ఆదర్శాల్లో ప్రధానమైంది. ఏమిటీ హిందూ సంస్కృతి? అందులో కీలక అంశాలేమిటి? అందరికీ అవి ఆమోదయోగ్యమా? అన్న ప్రశ్నలకు జవాబులు తేలికగా లభించవు. ఆ సంగతిని కాస్త పక్కనపెడదాం. పైకి చెప్పే ఆదర్శాలు, రాజకీయాలు ప్రకారమైతే ఇందిర, మోదీలు భిన్న ధ్రువాల్లాగే కనపడతారు. ముఖతః చెప్పే మాటలను బట్టి నాయకులను అంచనా వేస్తే రాజకీయ విశ్లేషణ అతి చప్పగా ఉంటుంది. లోతుగా తరచి చూస్తే కీలక విషయాల్లో ఇద్దరికీ సారూప్యత ఉంది. ఇద్దరూ నెహ్రూ అనంతరం దేశ రాజకీయాలపై తీవ్ర ప్రభావాన్ని చూపించిన నేతలే. మోదీ అయితే ఇంకా కలగచేస్తూనే ఉన్నారు. దేశ రాజకీయాలను ఇందిర తిప్పిన మలుపు మామూలైంది కాదు. కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వమూ రెండింటి పైనా విపరీత ప్రభావాన్ని కలగచేశారు. భారత రాజకీయాలను లోతుగా పరిశీలించిన పాల్ బ్రాస్ లాంటి నిపుణులు దీని గురించి విపులంగా రాశారు. ఇందిర కంటే ముందు కాంగ్రెస్ పార్టీలో ఏకచ్ఛత్రాధిపత్యం లేదు. కింది నుంచి పై స్థాయి వరకూ ప్రజాస్వామ్యం ఎంతో కొంత ఉండేది. సొంత బలమున్న నేతలు ప్రతి రాష్ట్రంలోనూ ఉండేవారు. పీసీసీ, సీఎల్పీ నాయకత్వ స్థానాలకు ఎన్నికలు జరిపిన సందర్భాలు చాలానే ఉండేవి. స్థానికంగా తలెత్తే సమస్యలకు పరిష్కారాలను కూడా పలు సందర్భాల్లో రాష్ట్రస్థాయి నేతలే ప్రధానంగా కనుగొనేవారు. అంతెందుకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో నెహ్రూ మాట చెల్లుబాటు కాని సందర్భాలు ఉండేవి. మెజారిటీ అభిప్రాయాలకు విలువిచ్చే నెహ్రూ ఇష్టంలేకపోయినా వాటిని అంగీకరించేవారు. అంబేడ్కర్ తయారు చేసిన హిందూకోడ్ బిల్లు విషయంలో నెహ్రూ ఆ విధంగానే వెనుకడుగు వేశారు. ఎన్నికల నిర్వహణ, నిధుల సేకరణ, ప్రచారం లాంటి అంశాల్లో సైతం స్థానిక నేతలే కీలక పాత్ర పోషించేవారు. మన ప్రజాస్వామ్యం ప్రపంచంలోనే ప్రత్యేకమైంది. కులాలు, మతాలు, ప్రాంతాల వారీ డిమాండ్లు రావటం ఇక్కడ అత్యంత సహజం. పరిమిత అస్తిత్వాల హద్దులు దాటి విశాల జాతీయ ప్రయోజనాల దిశగా సాధారణ ప్రజలు సమీకృతం కావటం అరుదుగా జరుగుతుంది. ఆర్థిక స్థితిగతుల ఆధారంగా రైతు, కార్మిక, మధ్య తరగతి వర్గాలుగా ప్రజలు సమీకృతులు కావటం కూడా సంపూర్ణంగా జరగని పరిస్థితి దేశంలో ఉంది. టీవీల్లో మన ఎన్నికల విశ్లేషణలు చూడండి. కులం, మతం, ప్రాంతం చుట్టూ ప్రధానంగా తిరిగేవే ఎక్కువ. ఇట్లాంటి పరిస్థితులు ఉండబట్టే కులం, ప్రాంతం, భాష ఆధారంగా పోటీలు, పెత్తనాలు, వైషమ్యాలు ఎదురవుతాయి. వీటి ఆధారంగా పరస్పర విరుద్ధమైన డిమాండ్లు తలెత్తటం సహజం. స్థానిక నాయకత్వాలు వీటిని పరిష్కరించలేనప్పుడు పరిస్థితి విషమించి హింసకు దారి తీసేది. ఇందిరకు ముందునాటి కాంగ్రెస్ నాయకత్వానికి వీటిని కొంతలో కొంత స్థానికంగా పరిష్కరించగలిగే సమర్థత ఉండేదనీ, దీనికి కారణం పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యమేనని బ్రాస్ విశ్లేషించారు. ఇందిర ఈ పరిస్థితిని పూర్తిగా మార్చివేశారు. ప్రజలకూ తనకూ మధ్య బలమైన రాష్ట్ర స్థాయి నాయకత్వాన్ని లేకుండా చేశారు. గరీబీ హటావో, రాజభరణాల రద్దు, బ్యాంకుల జాతీయకరణ, రుణమేళాలు, గుత్తాధిపత్య వ్యాపార నియంత్రణ లాంటి నినాదాలతో తనను తాను దీనజన బాంధవురాలిగా ప్రచారం చేసుకున్నారు. అన్ని స్థాయిల్లో పార్టీ ఎన్నికలకు తిలోదకాలు ఇచ్చి సీల్డు కవర్ సంస్కృతిని ప్రవేశపెట్టారు. సీఎంలను ఇష్టం వచ్చినట్లు మార్చారు. ప్రతిపక్ష పార్టీల ప్రభుత్వాలను ఆర్టికల్ 356 ఆసరాతో కూల్చివేశారు. లైసెన్స్ అండ్ పర్మిట్‌రాజ్‌ని బలోపేతం చేసి పరిశ్రమలను కట్టడి చేశారు. డిమాండును బట్టి ఉత్పత్తులను పెంచుకునే వెసులుబాటు పరిశ్రమలకు ఉండేది కాదు. దిగుమతులపైనా ఎన్నో ఆంక్షలు. ప్రభుత్వాన్ని, పార్టీని సంపూర్ణంగా తన చుట్టూ తిప్పుకోవటంతో మరో విపరీత పరిణామం చోటు చేసుకుంది. రాజకీయాల్లో వ్యక్తిపూజ పరాకాష్ఠను అందుకుంది. స్వీయప్రేమ (నార్సిజం) అవధులను దాటిపోయింది. వీర విధేయులు, భజనపరులతో పార్టీ నిండిపోయింది. స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తి, నెహ్రూ ఆదర్శ భావాలు, ఉదార దృక్పథం నుంచి ప్రేరణ పొందిన ఒక వర్గం కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడూ ఉండేది. కానీ దాని పాత్ర క్రమేపీ క్షీణించిందే తప్ప పెరగలేదు. అధికారంలో లేనప్పుడు ఈ వర్గం గొంతు కాస్త బలంగా వినిపించేది. వైరి పక్షంపై సైద్ధాంతిక దాడికి అది ప్రధానంగా ఉపకరించేది.మోదీకి ఇందిరకూ సారూప్యత ఇరువురూ ప్రకటించుకున్న భావజాలంలో లేకపోవచ్చు. కానీ పార్టీ, ప్రభుత్వం మోదీ కేంద్రంగా మారిపోయిన ప్రస్తుత పరిస్థితుల్లో ఇద్దరి మధ్యా సారూప్యత స్పష్టంగా కనపడుతోంది. అయితే కాంగ్రెస్ కంటే బీజేపీ చరిత్ర భిన్నమైంది. అనేక భావజాలాల సమాహారంగా కాంగ్రెస్ ఒకనాడు ఉండేది. బీజేపీ, సంఘ్ పరివార్ భిన్న భావజాలాలకు ఎన్నడూ చోటు ఇవ్వలేదు. హిందూ సంస్కృతిని వ్యతిరేకించే ఏ భావజాలాన్ని ఆరెస్సెస్ ఉపేక్షించలేదు. కమ్యూనిజమే కాదు.. మత ప్రసక్తి లేని లౌకికవాదం కూడా పరివార్‌కు రుచించదు. సర్వమత సమాదరణను ప్రబోధించే భారత మార్క్ లౌకిక వాదంపై కూడా సానుకూలత లేదు. ఈ తరహా లౌకిక వాదాన్ని నిజ స్ఫూర్తితో అంగీకరిస్తే హిందూ ఆధిక్య జాతీయ వాదానికి అర్థం ఉండదు. భావజాల పరంగా బీజేపీకి ఉన్న ఈ ప్రత్యేకత దృష్ట్యా కూడా ఇందిరకు లేని సౌలభ్యం మోదీకి మరింత ఉందని చెప్పుకోవచ్చు. సైద్ధాంతిక విభిన్నత ఒక సంప్రదాయంగా, ఒరవడిగా లేనిచోట కేంద్రీకరణకు అనుకూలత ఎక్కువగా ఉంటుంది. అందుకే మోదీ వ్యక్తి పూజ ఇందిరకు మించిన స్థాయికి చేరుతోంది. దేవదూతగా మోదీని అభివర్ణించటమే ఇందుకు నిదర్శనం.

# మహారాష్ట్రలో మళ్లీ బిఆర్ఎస్ గులాబీ తుఫాను




తెలంగాణ రాష్ట్రంలో 24 గంటల కరెంటు, వ్యవసాయానికి సమృద్ధిగా నీరు, నిరుద్యోగులకు ఉపాధి, రైతులకు పథకాలు, దళితులకు పథకాలు, పేదలకు పథకాలు, ఇళ్లులేని వారికి పథకాలు, రాష్ట్రం లేదా ఇంత అభివృద్ధి పథకంతో సత్తా చాటిన రాష్ట్రం.. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధిని చేసి చూపించాలనే దృక్పథం కలిగిన నాయకుడు.తెలుగు మాట్లాడే మరియు సరిహద్దు ప్రాంతాలను దృష్టిలో ఉంచుకుని, ఆసక్తిగల అభ్యర్థులు మరియు క్రియాశీల కార్యకర్తల కలయిక నాందేడ్‌లో మళ్లీ నిర్వహించబడుతుంది. భారతదేశంలోని నాందేడ్ జిల్లా తెలంగాణ సరిహద్దులో ఉన్నందున మరియు తెలంగాణ రాష్ట్రానికి దగ్గరగా ఉన్నందున, అక్కడ జరుగుతున్న ప్రణాళికలు మరియు అభివృద్ధి గురించి ప్రజలకు తెలుసు. అందుకే నాందేడ్ జిల్లా సరిహద్దు ప్రాంతాలకు చెందిన పలువురు సామాజిక కార్యకర్తలు, సామాజిక సంస్థలు ఆ పార్టీ వైపు ఆకర్షితులవుతుండడంతో పాటు ఇతర పార్టీలకు చెందిన పలువురు సీనియర్ నేతలు, అధికారులు కూడా ఈ పార్టీలో చేరుతున్నారు. నాందేడ్ జిల్లా సరిహద్దు ప్రాంతాల నుంచి చాలా మంది ఉపాధి కోసం తెలంగాణ రాష్ట్రానికి వెళున్నారు. తెలంగాణ రాష్ట్రానికి సరిహద్దు ప్రాంతాల నుంచి చాలా మంది సందర్శకులు రావడంతో కదలికలు ఎక్కువగా ఉన్నాయి. మహారాష్ట్రలో అత్యధికంగా తెలుగు మాట్లాడే వారి సంఖ్య నాందేడ్ జిల్లాలో ఉంది.ఉన్నాయి. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్రాన్ని విడదీయడానికి అంతులేని కృషి, కృషి, సంకల్పం మరియు పట్టుదల చివరకు విజయం సాధించింది, ఆ తర్వాత విడిపోయిన రాష్ట్ర సరైన అభివృద్ధి కోసం కుటుంబం మొత్తం ఈ సమస్యకు తమను తాము అంకితం చేసింది. ఒక రాష్ట్ర విభజన తర్వాత మరో రాష్ట్రం ఏర్పడినప్పుడు ఆ రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందాలో అభివృద్ధి చేసి చూపించారు. తెలంగాణ రాష్ట్రంలాగా యావత్ భారతదేశంలో అభివృద్ధి చెందాలనే చిత్తశుద్ధితో రాష్ట్ర స్థాయి పార్టీని జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని, ఇందుకు ఎంతో మంది ప్రజా సంఘాలు, సామాజిక కార్యకర్తలు ముందుకు వస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి జాతీయ పార్టీగా మారేందుకు ఆ పార్టీ పేరును భారత రాష్ట్ర సమితిగా మార్చారు. భారత రాష్ట్ర సమితి జాతీయ పార్టీగా అవతరించిన తర్వాత యావత్ భారతదేశాన్ని తెలంగాణ తరహాలో అభివృద్ధి చేసేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ మనస్ఫూర్తిగా కృషి చేస్తున్నారు. భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి పద్ధతి నేర్చుకోవలసిన విషయం. గత తొమ్మిదేళ్లలో బహిరంగ సభల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంతోపాటు వాటిని కూడా నెరవేర్చారన్నారు. మహారాష్ట్రలో ఎక్కువ మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్న మాట వాస్తవమేనని ఆయన ఓ బహిరంగ సభలో అన్నారు. మహారాష్ట్రలో ఒక రైతు ఆత్మహత్య చేసుకున్నప్పుడు, తెలంగాణ రాష్ట్రంతో పోలిస్తే ప్రభుత్వం నుండి అతనికి లభించే సహాయం చాలా తక్కువ. ప్రభుత్వం అందించే సాయం కూడా సమయానికి అందకపోవడంతో వారి ఇంటి వ్యక్తులు ఒక్కొక్కరుగా ప్రయాణం చేయాల్సి వస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో చూస్తే రైతు చనిపోతే, ఆత్మహత్యలు చేసుకుంటే అతని ఇంటికి ఎనిమిది నుంచి పదిహేను రోజుల్లో ఐదు లక్షల రూపాయలను ప్రభుత్వం రైతు బంధు యోజన పేరుతో పంపుతుంది. తెలంగాణ రాష్ట్రంలో ఆయన అమలు చేసిన పథకాలను కచ్చితంగా అమలు చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం చాలా పకడ్బందీగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అమలు చేశారు. దళితులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి దళిత సోదరులు పథకాలు అమలు చేస్తున్నారు. వయోభారంతో కంటి చూపు మందగించిన వారి కోసం ప్రభుత్వం కంటి వెలుగు అంటే కంటి చూపు అనే ఉచిత పథకాన్ని అమలు చేస్తోంది. రయుతు బంధు యోజన అంటే షెట్కారీ బాంధవ్ యోజన చాలా ప్రభావవంతంగా ఉంటుంది మరియు రైతులకు కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ప్రసవం తర్వాత తల్లీ, బిడ్డకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తూ కేసీఆర్ కిట్ అనే పథకం అమలవుతుందని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవించే నిరుపేద కుటుంబాల తల్లి, బిడ్డలకు ఈ పథకం ఎంతో అవసరం. శివారును నీటి రహితంగా తీర్చిదిద్దేందుకు మిషన్ కాకతీయ పేరుతో పథకం అమలుచేస్తున్నామని, తాగునీటి కోసం అల్లాడిపోకుండా ప్రతి ఇంటికీ తాగునీటి కుళాయిలు అందించేందుకు మిషన్ భగీరథ పథకం చేపడుతున్నామన్నారు. సుజలాం సుఫలం అంటే అన్ని చోట్లా పచ్చగా ఉండేలా మొక్కలు నాటే కార్యక్రమాలను అమలు చేస్తూ రాష్ట్రంలో హరిత హారం పథకాన్ని ప్రారంభించారు. కుల, మతాలకు అతీతంగా రాష్ట్రంలో నివసించే వధువుకు లక్ష రూపాయల కల్యాణలక్ష్మి పథకం, మైనార్టీ ముస్లింలకు షాదీ ముబారక్ పథకం అమలు చేస్తున్నారు. వృద్ధులు, పేదల కోసం ఆసరా పింఛన్ పథకాన్ని అమలు చేస్తున్నారు. బాలింతలు, గర్భిణులకు పాలు, గుడ్లు పంపిణీ చేసేందుకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఆరోగ్యలక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్నారు. పేదల కోసం ఆవాస్ యోజన అనేది పేదలకు పటిష్టమైన ఇళ్లను నిర్మించడానికి అమలు చేయబడిన పథకం, దీనిని తెలంగాణ రాష్ట్రంలో డబుల్ బెడ్‌రూమ్ యోజన అని పిలుస్తారు. ధంగర్, యాదవ్, గొల్ల నవాజం వారి కుటుంబాలకు జీవనోపాధిని అందించడానికి మరియు సాంప్రదాయ వ్యాపారం బాగా నడవడానికి మేకల పంపిణీ పథకం అమలు చేయబడింది. దళితులతో పాటు భూమిలేని దళిత మహిళలకు కూడా భూ పంపిణీ పథకం అమలవుతోంది. ఈ పథకాలు అమలవుతున్నప్పటికీ, దేశంలో చాలా మంది చదువుకున్న నిరుద్యోగ యువకులు ఉన్నారని, వారికి కూడా ఉపాధి లభించేలా కొన్ని చర్యలు లేదా కొన్ని పథకాలు అమలు చేయాలి. ఇటువంటి పథకాలు కూడా చాలా సక్రమంగా అమలు చేయబడతాయి. ఇందులో ఏ ప్రభుత్వ, ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు ఎలాంటి అలసత్వం లేకుండా ప్రణాళికను సక్రమంగా అమలు చేస్తున్నారు.

**డా. లక్ష్మీకాంత్ గోవిందరావు కల్ముర్గే**
**బిలోలి జిల్లా. నాందేడ్.**
**8888087513, 7720899089**

# 'కర్ణాటక' భారత్ భవిష్యత్తు కాదు

ఇల్లుఅలుకగానే పండుగ కాదు. కర్ణాటకలో భారతీయ జనతా పార్టీని ఓడించి కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఆ పురాతన పార్టీ అనుకూల మేధావులు రకరకాల విశ్లేషణలు ప్రారంభించారు. ప్రధానమైన విశ్లేషణలు మూడు ఉన్నాయి. అవి: (1) ప్రధానమంత్రి నరేంద్రమోదీకి, రాహుల్ గాంధీకి మధ్య పోటీగా ఈ ఎన్నికలు జరిగాయి కాంగ్రెస్ విజయం మోదీపై రాహుల్ విజయమేబీ (2) దక్షిణాదిలో బిజెపి పూర్తిగా తుడిచిపెట్టుకుపోయిందన్న అంచనాబీ (3) కర్ణాటక ఎన్నికలు జాతీయ స్థాయిలో మోదీ సారథ్యంలోని బిజెపి పతనానికి సంకేతం.ఈ మూడు వాదనలూ తప్పే. కర్ణాటక ఎన్నికలు జాతీయ స్థాయి ఎన్నికలు కావు. ఒక రాష్ట్ర పరిధిలో జరిగిన ఎన్నికలు ఇవి. బిజెపి అగ్రనాయకుడిగా ప్రధాని మోదీ సహజంగానే తమ పార్టీకి ప్రచారం చేశారు. బిజెపిలోనే కాదు జాతీయ స్థాయిలో మోదీకి మించి అత్యంత ఆకర్షణ గల నాయకుడు మరెవరూ లేరన్న విషయంలో ఎవరికీ సందేహం లేదు. అందువల్ల ఆయన క్రమశిక్షణ గల కార్యకర్తగా ప్రచార భారాన్ని తాను కూడా నిర్వహించారు. ఎవరికీ రానంత ఉధృతమైన ప్రజా ప్రతిస్పందన ఆయనకు లభించిందన్న విషయం కూడా ఎవరూ కాదనలేరు. అయితే ఈ ఎన్నికల ఫలితాలు మోదీ పరిపాలనపై ప్రజల తీర్పు ఎంత మాత్రమూ కాదు. అదే సమయంలో రాహుల్ గాంధీ నాయకత్వ సమర్థతకు అవి రుజువు కాదు. రాహుల్ నాయకత్వంలో కాంగ్రెస్ విజయం సాధించిందని, మోదీ దెబ్బతిన్నారని సంబరాలు పడుతున్న వారంతా ఎన్నికల సమయంలో ఈ ఎన్నికలను మోదీ–రాహుల్ పట్ల పోటీగా ఎందుకు అభివర్ణించలేదు? మోదీతో సమానంగా రాహుల్ విస్తృతంగా ఎందుకు ప్రచారం చేయలేదు? నామమాత్రంగా ప్రచారం చేసి ఎందుకు తప్పుకున్నారు? ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత కాంగ్రెస్ విజయానికి ఘనత రాహుల్ గాంధీకి ఇవ్వడం వందిమాగధులకు సులభం. నిజానికి మోదీ ప్రచారం మూలంగా అనేక నియోజకవర్గాల్లో బిజెపి విజయం సాదించిందని, ఓటు శాతం పెంచుకున్నదని చెప్పేందుకు ఆధారాలున్నాయి, రాహుల్ గాంధీ వల్ల ఒక్క ఓటు కూడా పెరిగిందని చెప్పడానికి ఏ ఆధారమూ లేదు. రాహుల్ గాంధీ నాయకత్వమే జాతీయ స్థాయిలో ప్రజలు కోరుకున్నట్లయితే జలంధర్ లోక్‌సభ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థి విజయం సాధించేవారు కదా. మరి అలా జరగలేదు. 24 సంవత్సరాలుగా ఈ నియోజకవర్గంలో గెలుస్తూ వచ్చిన కాంగ్రెస్ ఈ సారి పరాజయం పాలైంది. ఈ ఫలితాన్ని కాంగ్రెస్ భావజాలం గల పరిశీలకులు ఉద్దేశపూర్వకంగా విస్మరించారు. ఇంతెందుకు? రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర జరిపినప్పటికీ గత ఏడాది జరిగిన గుజరాత్ ఎన్నికల్లో కాంగ్రెస్ చిత్తుగా ఓడిపోయింది. కర్ణాటక ఎన్నికల ఫలితాల తర్వాత దక్షిణాదిలో బిజెపి తుడిచిపెట్టుకుపోయిందని వాదనలు చేస్తున్న వారు కూడా వాస్తవాలు పరిగణించడం లేదు. 2018లో బిజెపి 36.35 ఓట్లతో 104 సీట్లు సాధించింది. ఈ ఎన్నికల్లో కూడా బిజెపి ఓట్ల శాతం ఏ మాత్రం తగ్గలేదు. అంటే కర్ణాటకలో బిజెపికి ప్రజాబలం ఏ మాత్రం తగ్గలేదన్నట్లేకదా. మోదీ ఉధృతంగా ప్రచారం చేసిన బెంగళూరులో బిజెపి ఆరు శాతం ఓట్లు పెంచుకున్నది. దక్షిణ కర్ణాటకలో జనతాదళ్ ఓట్లు 8 శాతం తగ్గడం మూలంగా కాంగ్రెస్ ఓట్ల శాతం పెరిగి, బిజెపికి నష్టం చేకూరింది. కోస్తా కర్ణాటకలో బిజెపి ఓట్ల శాతం చెక్కుచెదరలేదు. ఇక్కడ బిజెపికి 47శాతం మేరకు ఓట్లు లభించాయి. కర్ణాటకలో తెలుగువారు బిజెపికి వ్యతిరేకంగా ఓటు వేశారని కాంగ్రెస్, ఆ పార్టీ నుంచి పుట్టిన కొన్ని ప్రాంతీయ పార్టీలు చేస్తున్న ప్రచారం కూడా పూర్తిగా అవాస్తవం. ఇక్కడ తెలుగువారు అత్యధికంగా ఉన్న నియోజకవర్గాల్లో బిజెపి గెలిచింది. 40 శాతం తెలుగు వారున్న బెంగళూరులోని 28 సీట్లలో 16 సీట్లు బిజెపి గెలుచుకున్నది. ఉదాహరణకు. ఎలహంకలో విశ్వనాథ రెడ్డి, బొమ్మనహళ్లిలో సతీష్ రెడ్డితో సహా అనేక ప్రాంతాల్లో తెలుగువారు విజయం సాధించగా, తెలుగు ఓటర్లు మెజారిటీ బిజెపి అభ్యర్థులను గెలిపించి మోదీ నాయకత్వం పట్ల తమ విశ్వాసాన్ని చాటుకున్నారు.



కర్ణాటకలో కాంగ్రెస్ గెలిచినంత మాత్రాన జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పుంజుకుంటుందని చెప్పేవారికి చరిత్ర తెలియదనే భావించాలి, 2019లో కాంగ్రెస్ మధ్యప్రదేశ్, రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించింది. అయితే పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుగా ఓడిపోయింది. అందువల్ల కర్ణాటకలో గెలిచినంత మాత్రాన జాతీయ స్థాయిలో కాంగ్రెస్ బిజెపికి ప్రత్యామ్నాయం అయ్యే అవకాశాలు ఎంత మాత్రమూ లేవు. ఒకవైపు కర్ణాటక ఎన్నికలు జరుగుతున్న సమయంలో ఉత్తర ప్రదేశ్‌లో నగరపాలిక ఎన్నికలు జరిగాయి. మొత్తం 1420 సీట్లలో బిజెపికి 813 సీట్లు రాగా, సమాజ్‌వాది పార్టీకి 191, బిఎస్‌పికి 85, కాంగ్రెస్‌కు 77 సీట్లు మాత్రమే లభించాయి. వారణాసి, లక్నో, అయోధ్య, ఝాన్సీ, ప్రయాగ్‌రాజ్‌లతో సహా మొత్తం 17 మేయర్ స్థానాలను బిజెపియే కైవశం చేసుకుంది. అంతేకాదు, ఇదే సంవత్సరంలో జరిగే రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ ఎన్నికల్లో బిజెపిని గట్టిగా ఢీకొని కాంగ్రెస్ తన సత్తాను నిరూపించుకోవడం అంత సులభం కాదు. ఈ రాష్ట్రాల్లో కాంగ్రెస్ నేతలు పదవులకోసం, సీట్ల కోసం కొట్లాడుకుంటున్నారు. మరో ఆరు నెలల్లో జరిగే తెలంగాణ ఎన్నికల్లో బిజెపి ధాటిని ఎదుర్కోవడం కోసం బిఆర్ఎస్ కాంగ్రెస్‌లు తీవ్రంగా చెమటోడుస్తున్న విషయం వారు కూడా కాదనలేరు.కర్ణాటకలో ఓడిపోయినప్పటికీ బిజెపికి ఆ రాష్ట్రంలో ప్రజాబలం ఏ మాత్రం తగ్గలేదన్నది వాస్తవం. అంతేకాదు, ఇవాళ దేశంలో బిజెపి, తన మిత్రపక్షాలతో కలిసి 15 రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న మాట కూడా వాస్తవం, బిజెపి ఉధృతిని అడ్డుకోవడానికి దేశంలోని ప్రతిపక్ష పార్టీలన్నీ కలిసికట్టుగా ఏకమయ్యేందుకు ప్రయత్నించడమే బిజెపి శక్తికి నిదర్శనం, ఏ ఒక్క పార్టీకి బిజెపిని ఎదుర్కోగల శక్తి ఇవాళ దేశంలో లేదని ఆ పార్టీలకు తెలుసు. 2024లో జరిగే లోక్‌సభ ఎన్నికలు పూర్తిగా ఒక ప్రత్యేక నేపథ్యంలో జరుగనున్నాయి. దేశంలో అభివృద్ధి, సుపరిపాలన, జాతీయ వాదం, అవినీతి నిర్మూలన లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ సారథ్యంలోని బిజెపి తిరుగులేని పార్టీగా అవతరించింది. ఆయన సారథ్యంలో దేశంలో ఎక్కడ చూసినా లక్షల కోట్ల మేరకు మౌలిక సదుపాయాలు అమలు అవుతున్నాయి. వేల కోట్ల మేరకు ఎలాంటి మధ్యదళారులు లేకుండా ప్రజలకు నేరుగా వారి ఖాతాల్లో సంక్షేమ పథకాల పేరుతో బదిలీ అవుతున్నాయి. మరో వైపు అధికారం కోసం ఏమైనా చేయడానికి సిద్ధపడే అవినీతిపరుల కూటమి మోదీ సారథ్యంలోని బిజెపిని ఏ రకంగానైనా గద్దెదించేందుకు ప్రయత్నిస్తాయనడంలో సందేహం లేదు, కాని ఈ అవినీతిపరుల అరాచక పాలన, అకృత్యాలు, కుటుంబ సభ్యుల దోపిడీ, విచ్ఛిన్నకర కార్యకలాపాల గురించి ప్రజలకు తెలుసు. కర్ణాటక ఎన్నికలు జాతీయ స్థాయిలో ప్రజల అభిప్రాయాలను మార్చలేవని, దేశ భవిష్యత్‌ను ప్రజలు ఏ మాత్రం పణంగా పెట్టేందుకు సిద్ధంగా లేరని కుహనా మేధావులకు ఇంకా అర్థం కావడం లేదు.

# అన్యాయాలు అక్రమాలు దుర్మార్గాలు దౌర్జన్యాలు ఆగాలంటే జడ్జిల సంఖ్య పెరగాలి

**రాజ్యాంగ పరిరక్షణ వేదిక**

మనదేశంలో ఆర్థిక అసమానతలు,సామాజిక అసమానతలు,పేదరికం, ఆధిపత్య కులాల అహంకారం, దౌర్జన్యాలు పెట్టుబడిదారి విధానాల వలన దేశంలో ఉన్న ఫ్యూడల్ భావాల వలన ఆధిపత్య కులాల దౌర్జన్యాల వలన నేరాలు జరిగినాయి. జరుగుతున్నాయి. పెరుగుతున్నాయి.నేరాలకు తగ్గాలంటే కొంత ప్రశాంతత కావాలంటే దేశంలో జడ్జిల సంఖ్య బాగా పెరగాలి. మన దేశంలో 10 లక్షల మందికి 1.47 జడ్జీలుగా ఉన్నట్లు 4635 ఖాళీలు ఉన్నాయని గణాంకాలు చెబుతున్నాయి.అదే అమెరికాలో 10 లక్షల మందికి 107 మంది జడ్జీలు ఉన్నారు.మరి మన వాళ్ళు ప్రతిదానికి అమెరికా అనిచెబుతారు కదా. మరి అమెరికాలో తోటి పోలిస్తే మన జడ్జిల సంఖ్య ఎంత ఉండాలి.మన జనాభా 142 కోట్లు మరి 142 కోట్లకి ఎంతమంది జడ్జిల కావాలి.అమెరికా తోటి పోల్చుకుంటే మనకి జడ్జిల సంఖ్య 1,80,940 మంది జడ్జీలు కావాలి. అప్పుడే మన దేశంలో అవినీతి,దుర్మార్గాలు దౌర్జన్యాలు, దురాగతాలు, ఆకలి చావులు, హత్యలు, ఆత్మహత్యలు, తగ్గుతాయి. సత్వర న్యాయం జరుగుతుంది.త్వరితగతిన న్యాయం వచ్చినప్పుడే కదా ప్రశాంతత ఉంటుంది. కాబట్టి ఈనాడు ప్రజా సంఘాలు జడ్జిల సంఖ్య పెంచడానికి ఉద్యమాలు చేయాలి.అసలు ఎందుకు జడ్జిల సంఖ్య తక్కువ ఉన్నది అనేది పరిశీలించినట్లయితే మన దేశంలో ఉన్న ఆధిపత్య కులాల వలన, వారి రాజకీయాల వలన జడ్జీల సంఖ్య పెరగడం లేదు.వాళ్లకి జడ్జిల సంఖ్య పెరగటం వారికి ఇష్టం ఉండదు. వాళ్ళు నేరస్తులు కావున జడ్జిల సంఖ్య పెరగాలని కోరుకోరు. ఎందుకంటే వాళ్లు జైలులో ఉండాల్సి వస్తుంది కాబట్టి.కోర్టులలలో న్యాయం జరగడం లేదని అనడం కన్న, జడ్జిల సంఖ్య పెంచడానికి అంబేద్కర్ సంఘాలు, ప్రజాస్వామిక సంఘాలు జడ్జిల సంఖ్య పెంచడానికి కృషి చేయాలి. న్యాయమూర్తులు అడ్వకేట్ లు ఈ కర్తవ్యాన్ని తీసుకొని ముందుకు నడవాలి. జడ్జిల సంఖ్య ను పెంచు కోవాలి. అమెరికాలో న్యాయమూర్తులు సగటున ఏడాదికి 81 కేసులను పరిష్కరిస్తూ ఉంటే మన న్యాయమూర్తులు 2,600 కేసులు పరిష్కరిస్తున్నారు. ఎంత కష్టం తీసుకుంటున్నారు. వారిపై ఎంత ఒత్తిడి ఉంటుంది.వేల కేసులు పెండింగ్ లో ఉన్నాయి.2016లో గౌరవ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి తాకూరు గారు 70,000 మంది జడ్జిల సంఖ్య కావాలని అన్నారు. కాని అమెరికా తోటి కంపేర్ చేసుకుని మన 142 కోట్ల ప్రజానీకానికి ఒక 1,81,000 మంది కావాలి. ప్రజాతంత్ర వాదులు కమ్యూనిస్టులు అంబేద్కర్ వాదులు కార్యక్రమాలు చేపట్టి జడ్జీల సంఖ్య ను పెంచడానికి కృషి చేయాలని రాజ్యాంగ పరిరక్షణ పరిరక్షణ వేదిక విజ్ఞప్తి చేస్తుంది. 1,81, 000 జడ్జీలను నియమించాలని రాజ్యాంగ పరిరక్షణ వేదిక ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది.

**కామేశ్వరరావు ప్రధాన కార్యదర్శి.**
**రాజ్యాంగ పరిరక్షణ వేదిక. 9849008986**

# జనహృదయనేత.. జన్మదిన వేడుకలు



చేవెళ్ల మే 16,(ప్రజాపాలన):చేవెళ్ల ముద్దు బిడ్డ చేవెళ్ల అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కాలే యాదయ్య జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు కేజీఆర్ గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల నియోజకవర్గం నవాబ్ పేట్,శంకర్ పల్లి,షాబాద్,మొయినాబాద్,చేవెళ్ల,కు సంబంధించిన పార్టీ నాయకులు ఎమ్మెల్యే జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.తన పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య చిలుకూరు బాలాజీ టెంపుల్ లో వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని శివలింగానికి అభిషేకం నిర్వహించారు. అనంతరం మొయినాబాద్,చేవెళ్ల మండల కేంద్రంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య కు,జడ్పిటిసి శ్రీకాంత్,చేవెళ్ల బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో గజమాలతో స్వాగతం పలికి, కెజిఆర్ గార్డెన్స్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ...చేవెళ్ల నా గుండెకాయ.నా ప్రాణం ఉన్నంతవరకు చేవెళ్ల నియోజకవర్గ ప్రజలకు నిరంతరం సేవ చేస్తానని అన్నారు. ఈసారి కూడా ఎమ్మెల్యే టికెట్ తనకే వస్తుందని మరోసారి ఎమ్మెల్యేగా గెలిచి ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని అన్నారు.తనపై ఎనలేని అభిమానం చూపుతున్న నియోజకవర్గ ప్రజలందరికీ జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి,కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి , నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.మీ ప్రేమ ఆప్యాయతలు అభిమానం ఎప్పుడు ఇలాగే కలకాలం తనపై ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గం ప్రజా ప్రతినిధులు,ఎంపీపీలు, ఎంపీటీసీలు సర్పంచులు జడ్పిటిసిలు, మండలాల అధ్యక్షులు మార్కెట్ కమిటీ చైర్మన్ లు పిఎసిఎస్ చైర్మన్లు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# టెలి కమ్యూనికేషన్ విభాగం ద్వారా ప్రారంభించిన సంచార్ సాతి సిటిజన్ సెంట్రిక్ పోర్టల్




హైదరాబాద్: కోట్ల మంది చందాదారులతో, భారతదేశం ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద టెలికాం పర్యావరణ వ్యవస్థగా అవతరించింది. కమ్యూనికేషన్తో పాటు, బ్యాంకింగ్, వినోదం, ప్రభుత్వ సేవలను పొందడం మొదలైన వాటి కోసం మేము మొబైల్ ఫోన్లను క్రమం తప్పకుండా ఉపయోగిస్తున్నాము. అందువల్ల, వినియోగదారులు గుర్తింపు దొంగతనం, నకిలీ KYC, మొబైల్ పరికరాల దొంగతనం, బ్యాంకింగ్ మోసాలు మొదలైన వివిధ మోసాల నుండి రక్షించబడటం చాలా కీలకం. వినియోగదారులను రక్షించడానికి, టెలికాం శాఖ సంచార్ సాథి అనే పౌర కేంద్రీకృత పోర్టల్ను అభివృద్ధి చేసింది (https //www.sancharsaathi.gov.in). పై విషయాలను దృష్టిలో ఉంచుకుని డిపార్ట్మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ ఫీల్డ్ యూనిట్, అశోక్ కుమార్, Spl. ఈరోజు సికింద్రాబాద్లోని CTO బిల్డింగ్లో డైరెక్టర్ జనరల్ టెలికాం ప్రెస్ మీట్ నిర్వహించారు. మీడియాను ఉద్దేశించి అశోక్ కుమార్ మాట్లాడుతూ, ప్రారంభ మార్గాల్లో 481973 మొబైల్ ఫోన్లు బ్లాక్ చేయబడ్డాయి, సంచార్ సాథీ పోర్టల్లో అందుబాటులో ఉన్న CEIR అప్లికేషన్ ద్వారా 243875 మొబైల్ ఫోన్లు కనుగొనబడ్డాయి. ఈ సంచార్ సాథీ పోర్టల్ ప్రపంచ టెలికమ్యూనికేషన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మే 17, 2023 నుండి పాన్ ఇండియాలో పని చేస్తుంది. సంచార్ సాథీ పౌరులకు వీటిని అనుమతిస్తుంది:వారి పేర్లపై నమోదు చేయబడిన కనెక్షన్లను తనిఖీ చేయండి. మోసపూరితమైన లేదా అవసరం లేని కనెక్షన్లను నివేదించండి. దొంగిలించబడిన/పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను బ్లాక్ చేయండి. మొబైల్ ఫోన్ను కొనుగోలు చేసే ముందు IMEI వాస్తవికతను తనిఖీ చేయండి. సంచార్ సాథీ పోర్టల్ మోసపూరిత కార్యకలాపాలకు వ్యతిరేకంగా పోరాడేందుకు పౌరులకు శక్తినిస్తుంది. మొత్తం వ్యవస్థను డిపార్ట్మెంట్ అంతర్గతంగా రూపొందించింది. టెలికాం యొక్క.సిస్టమ్ కింది మాడ్యూళ్లను కలిగి ఉంది. సెంట్రలైజ్డ్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్. ఏదైనా మొబైల్ పరికరం దొంగిలించబడినా లేదా పోయినా, వినియోగదారు IMEI నంబర్లను పోర్టల్లో సమర్పించవచ్చు. పోలీసు ఫిర్యాదు కాపీతో పాటు వినియోగదారు సమర్పించిన సమాచారం ధృవీకరించబడుతుంది. సిస్టమ్ టెలికాం సర్వీస్ ప్రొవైడర్లు మరియు లా ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీలతో ఏకీకృతం చేయబడింది. సమాచారం ధృవీకరించబడిన తర్వాత, దొంగిలించబడిన మొబైల్ ఫోన్లను భారతీయ నెట్వర్క్లలో ఉపయోగించకుండా సిస్టమ్ బ్లాక్ చేస్తుంది. ఎవరైనా దొంగిలించబడిన పరికరాన్ని ఉపయోగించడానికి ప్రయత్నిస్తే, పరికరాన్ని ట్రేస్ చేయడానికి సిస్టమ్ లా ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీలను అనుమతిస్తుంది. దొంగిలించబడిన పరికరం తిరిగి పొందబడినప్పుడు, IMEI పోర్టల్లో అన్బ్లాక్ చేయబడుతుంది. సిస్టమ్ దొంగిలించబడిన/పోగొట్టుకున్న మొబైల్ల వినియోగాన్ని నిరోధిస్తుంది. ఇది భారతీయ నెట్వర్క్లో ఉపయోగించబడే సరికాని లేదా నకిలీ IMEIలతో మొబైల్లను కూడా నిరోధిస్తుంది. మీ మొబైల్ గురించి తెలుసుకోండి. ఇది వారి మొబైల్ పరికరం యొక్క IMEI యొక్క వాస్తవికతను తనిఖీ చేయడానికి పౌరులకు సౌకర్యాన్ని కల్పిస్తుంది. మోసం నిర్వహణ మరియు వినియోగదారుల రక్షణ కోసం టెలికాం అనలిటిక్స్. పేపర్ ఆధారిత డాక్యుమెంట్లను ఉపయోగించి ఆమె/అతని పేరుతో తీసుకున్న మొబైల్ కనెక్షన్ల సంఖ్యను తనిఖీ చేయడానికి ఇది వినియోగదారుని సులభతరం చేస్తుంది. వినియోగదారు పోర్టల్లో ఆమె మొబైల్ నంబర్ను నమోదు చేసి, OTPని ఉపయోగించి ప్రమాణీకరిస్తారు. సిస్టమ్ పేపర్ ఆధారిత పత్రాలను (పేపర్ ఆధారిత ఆధార్, పాస్పోర్ట్ మొదలైనవి) ఉపయోగించి ఆమె పేరు మీద తీసుకున్న మొత్తం కనెక్షన్లను చూపుతుంది. సిస్టమ్ మోసపూరిత కనెక్షన్లను నివేదించడానికి వినియోగదారులను అనుమతిస్తుంది. ఇది అవసరం లేని కనెక్షన్లను బ్లాక్ చేయడానికి కూడా వినియోగదారులను అనుమతిస్తుంది. వినియోగదారులు నివేదించిన తర్వాత, సిస్టమ్ మళ్లీ ధృవీకరణ ప్రక్రియను ట్రిగ్గర్ చేస్తుంది మరియు కనెక్షన్లు నిలిపివేయబడతాయి. ASTR (టెలికాం సబ్స్క్రైబర్ వెరిఫికేషన్ కోసం కృత్రిమ మేధస్సు మరియు ముఖ గుర్తింపు శక్తితో కూడిన పరిష్కారం)న నకిలీ/నకిలీ పత్రాలను ఉపయోగించి పొందిన మొబైల్ కనెక్షన్లు సైబర్ మోసాలకు ఉపయోగించబడతాయి.న ఈ ప్రమాదాన్ని అరికట్టడానికి, మోసపూరిత/నకిలీ పత్రాలను ఉపయోగించి జారీ చేయబడిన సిమ్లను గుర్తించడానికి టెలికాం శాఖ పవర్డ్ టూల్ ను అభివృద్ధి చేసింది. ASTR ఫేషియల్ రికగ్నిషన్ మరియు డేటా అనలిటిక్స్ యొక్క వివిధ పద్ధతులను ఉపయోగించింది. మొదటి దశలో, పేపర్ ఆధారిత KYCతో కనెక్షన్లు విశ్లేషించబడ్డాయి. ASTR ఉపయోగించి విజయం మొదటి దశలో, 87 కోట్ల కంటే ఎక్కువ మొబైల్ కనెక్షన్ల విశ్లేషణ జరిగింది. ఇంత పెద్ద డేటా ప్రాసెసింగ్ కోసం, పరమ-సిద్ధి సూపర్ కంప్యూటర్ ఉపయోగించబడింది. వందల కొద్దీ కనెక్షన్లను పొందడానికి ఒక ఫోటోగ్రాఫ్ని ఉపయోగించిన అనేక సందర్భాలు కనుగొనబడ్డాయి. మొత్తం 40.87 లక్షల అనుమానిత మొబైల్ కనెక్షన్లు కనుగొనబడ్డాయి. నిర్ణీత ధృవీకరణ తర్వాత 36.61 లక్షల కనెక్షన్లు ఇప్పటికే డిస్కనెక్ట్ చేయబడ్డాయి. మిగిలినవి ప్రాసెస్లో ఉన్నాయి. అటువంటి మొబైల్ కనెక్షన్లను విక్రయించడంలో పాల్గొన్న 40,123 పాయింట్ ఆఫ్ సేల్స్ , సర్వీస్ ప్రొవైడర్లచే బ్లాక్ లిస్ట్ చేయబడ్డాయి మరియు భారతదేశం అంతటా 150 కంటే ఎక్కువ FIRలు నమోదు చేయబడ్డాయి. డిస్కనెక్ట్ చేయబడిన నంబర్ల వివరాలు బ్యాంకులు, పేమెంట్ వాలెట్లు మరియు సోషల్ మీడియా ప్లాట్ఫారమ్లతో ఈ నంబర్లను వారి ఖాతాలతో విడదీయడం కోసం భాగస్వామ్యం చేయబడ్డాయి.

# అమృతకాలంలో అవకాశాన్ని అందిపుచ్చుకుని దేశ అభివృద్ధి లో బాగస్వామ్యులు కండి





హైదరాబాద్ :రోజ్ గార్ మేళాలో ఉద్యోగ నియామకపత్రాలు పొందిన అభ్యర్థులకు కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి సూచన. కేంద్రం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని యువతకు పిలుపునిచ్చిన కేంద్రమంత్రి. 10 లక్షల ఉద్యోగాలే లక్ష్యంగా మోదీ ప్రభుత్వం ముందుకెళ్తుంటే – పేపర్ లికేజీలతో కేసుల పేరుతో ఆలస్యం చేస్తు యువతను వేధిస్తోంది తెలంగాణ ప్రభుత్వం.సికింద్రాబాద్ SVIT ఆడిటోరియంలో జరిగిన రోజ్ గార్ మేళాలో పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి..నేడు దేశవ్యాప్తంగా 45 ప్రాంతాల్లో రోజ్ గార్ మేళా.. 71 వేల మందికి అభ్యర్థులకు నియామక పత్రాల అందజేత. 100వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకునే సమయానికి భారత్ విశ్వగురు స్థానంలో ఉండాలనేదే మోదీ ఆకాంక్ష కిషన్ రెడ్డి మోదీ అవినీతిరహిత పాలన అందిస్తున్నారన్న కిషన్ రెడ్డి. రాబోయే 25 ఏళ్లు యువత దేశ ప్రగతిలో కీలక పాత్ర వహించాలన్న కిషన్ రెడ్డి అమృతకాలంలో అవకాశాల్ని అందిపుచ్చుకుని దేశ అభివృద్ధి లో బాగస్వామ్యులు కావాలని యువతకు పిలుపునిచ్చారు కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి. రాత్రి, పగలు కష్టపడి ఉద్యోగాలు సంపాదించేందుకు సహకరించిన తల్లిదండ్రులను మరిచిపోవద్దని అభ్యర్థులకు సూచించారు. దేశవ్యాప్తంగా వివిధ శాఖల్లో ఉద్యోగాలు పొందిన 71 వేల మంది అభ్యర్థులకు అపాయింట్మెంట్ లెటర్స్ అందజేసేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రోజ్ గార్ మేళా ను వర్చువల్ గా ఢిల్లీ నుంచి ప్రారంభించారు. సికింద్రాబాద్ లోని స్వామి వివేకానంద ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి పాల్గొని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన వారికి నియామకపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గారు మాట్లాడుతు రాబోయే 10 నెలల్లో 10 లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయాలని ప్రధాని మోదీ లక్ష్యంగా పెట్టుకున్నారని ఇప్పటకే 3లక్షల 60వేల ఉద్యోగాలు భర్తీ చేసారని చెప్పారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. దీని కోసమే ప్రతీ నెల రోజ్ గార్ మేళా నిర్వహించడంతో పాటు .. స్వయంగా ప్రధాని ఈ కార్యక్రమంలో పాల్గొంటు ప్రధాని మోదీ లక్ష్యాలను యువతకు తెలియజేశారు. “కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో ఖాళీలు గుర్తించిన మోదీ.. వాటిని వెంటనే భర్తీ చేయాలని నిర్ణయం తీసుకున్నారు ఉద్యోగాలు భర్తీ చేయమని అడిగితే కేసుల పేరుతో ఆలస్యం చేస్తున్నారు. తెలంగాణలో టీఎస్పీఎస్సీ పేపర్ లీక్ అయ్యి.. ఎలా ఉద్యోగాల భర్తీ ఆలస్యమైందో చూశాం. అందుకే ప్రధాని మోదీ స్వయంగా 10 నెలల్లో 10 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. నైపుణ్యం ఉన్న వారికి ఉద్యోగాలు రావాలని ప్రధాని ఆదేశాలు ఇచ్చారు. ప్రతీ నెల ప్రధాని స్వయంగా వచ్చి మాట్లాడుతున్నారు. ఇలానే 45 ప్రాంతాల్లో 71 వేల మంది నిరుద్యోగులకు జాబ్స్ అందిస్తున్నారు. వచ్చే 25 ఏళ్లు మనకు ఎంతో కీలకం. వివిధ పరిస్థితుల కారణంగా దేశం ఇప్పటి వరకు ముందుకు వెళ్లలేదు. ఇప్పుడిప్పుడే అన్ని రకాల సౌకర్యాలు కల్పించుకుంటున్నాం. 75 సంవత్సరాల స్వతంత్ర్య దినోత్సవం పండుగ జరుపుకుంటున్నాం. ఇటీవలే ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశంగా భారత్ నిలిచింది. అత్యధిక యువత కలిగిన దేశం కూడా మనదే. ఎర్ర కోట మీద జెండా ఎగురవేస్తూ.. వచ్చే 25 ఏళ్ల తర్వాత 100 సంవత్సరాల స్వతంత్ర్య దినోత్సవం జరుపుకుంటామన్నారు మోదీ. అప్పుడు ఎవరు ప్రధానిగా ఉంటారో తెలియదన్న మోదీ.. ఆ సమయానికి విశ్వగురు స్థానంలో దేశాన్ని నిలబెట్టాలన్నారు. యువత దేశానికి ఏదో చేయాలని ముందుకు వస్తున్నారు. రాబోయే రోజుల్లో వారు దేశ ప్రగతికి కీలకం కావాలి.” అని కిషన్ రెడ్డి అన్నారు. “కరోనా సమయంలో ప్రధాని మోదీ హైదరాబాద్ లోని భారత్ బయోటెక్ కంపెనీకి వచ్చారు. వ్యాక్సిన్ తీసుకు రావడానికి కృషి చేశారు. వాచ్ పేయి ప్రధానిగా ఉన్నప్పుడు ఒక్క రితో మొదలైన సెల్ ఫోన్ ఇప్పుడు రిక్షా కార్మికుడి వరకు చేరింది. సెల్ ఫోన్ లేకుండా ఎవరు బయటకు రావడం లేదు. మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన సమయంలో భారత్ లో రెండే రెండు సెల్ ఫోన్ కంపెనీలు ఉండేవి. ఇప్పుడు 18 వేల కోట్ల విలువైన సెల్ ఫోన్లు ప్రపంచానికి మనం అందిస్తున్నారు. యాపిల్ ఫోన్లను భారత్ లోనే 4 కంపెనీలు తయారు చేస్తున్నాయి. 2014 ప్రధాని రెండు ప్రధాన అంశాలపై ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అందులో ముఖ్యమైంది అవినీతిపై పోరాటం. అప్పటి పాలకులు 12 లక్షల కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని దోపిడి చేశారు. ఆ సమయంలో ప్రజలు అవినీతి రహిత ప్రభుత్వం దేశంలో రావాలని.. సమర్థవంతమైన ప్రధాని ఉండాలని కోరుకున్నారు. ప్రజలు కోరుకున్నట్టే మోదీ ప్రధాని అయ్యారు. మోదీ పాలనలో దేశంలో కశ్మీర్, ఐఎస్ఐ, ఉగ్రవాదం తగ్గుముఖం పట్టింది. రష్యా, యుక్రెయిన్ యుద్ధం కారణంగా అక్కడ చిక్కుకుపోయిన 25 వేల మంది ఎంబీబీఎస్ విద్యార్థులను రెండు దేశాలతో మాట్లాడి క్షేమంగా ఇండియాకు తీసుకొచ్చారు. ఇలా దేశం కోసం మోదీ ఎంతో చేశారు. అందుకే యువత ఈ ఉద్యోగాలకు సేవగా భావించి చేయాలి.” అని కిషన్ రెడ్డి అన్నారు.

# క్రీడలతో శారీరక దృఢత్వం మానసిక వికాసం

**వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**





వికారాబాద్ బ్యూరో 16 మే ప్రజా పాలన : క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసం కలుగుతుందని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. మంగళవారం వికారాబాద్ మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామంలో సీఎం కప్ ఆటల పోటీలలో భాగంగా వాలీబాల్ ఆటకు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి తల్లిదండ్రి క్రికెట్ పట్లనే ఆసక్తి చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటలలో టికెట్ ఒక్కటే ప్రాధాన్యం కాకుండా మరెన్నో ఆటలు ఉన్నాయని వాటి వైపు ప్రతి తల్లిదండ్రి దృష్టి సారించాలని సూచించారు. సీఎం కప్ ఆటల పోటీలలో వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో, అథ్లెటిక్స్, ఫుట్ బాల్ పోటీలు నిర్వహించనున్నారని స్పష్టం చేశారు. ప్రతి క్రీడాకారుడు గెలుపోటములను సమానంగా తీసుకోవాలని హితువు పలికారు. డిపిఓ తరుణ్ కుమార్ మాట్లాడుతూ క్రీడలలో ఎవరో ఒక్కరు మాత్రమే గెలుస్తారని మరొకరు ఓడిపోతారని అన్నారు. ప్రయత్నం అనే తల్లికి గెలుపు ఓటములు రెండు కూడా బిడ్డలాంటివని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీపీ కామిడీ చంద్రకళ ఎంపీడీవో మల్లా సత్తయ్య ఎంపీ ఓ పడమటి నాగరాజు వివిధ గ్రామాల సర్పంచులు క్రీడాకారులు కోచ్ లు తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న రాగిడి లక్ష్మారెడ్డి



మేడిపల్లి, మే16 (ప్రజాపాలన ప్రతినిధి) : ఉప్పల్ నియోజకవర్గం చిలుకానగర్ డివిజన్ చౌరస్తాలో ఆదిత్య హాస్పిటల్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన డెంగ్యూ వ్యాధిపై అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య హాస్పిటల్ డైరెక్టర్ గుడిపాటి శరత్ చౌదరి మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. జాతీయ డెంగ్యూ డే కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి అనేది అత్యంత ప్రమాదకరమైనదని ప్రజలు ఈ వ్యాధి పట్ల తగు చర్యలు తీసుకుంటూ, తమ పరిసర ప్రాంతాల్లో నిలువ ఉన్న నీటిని శుభ్రపరచుకుంటూ పరిసరాలను మరియు కాలనీలను శుభ్రంగా ఉంచుకోవాలని. ఈ డెంగ్యూ వ్యాధి పట్ల పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చేశారు. అలాగే రాబోయే రోజుల్లో వర్షాకాలం ఉన్నందున మరిముఖ్యంగా ఈ డెంగు వ్యాధి ప్రబలే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలుగా ప్రభుత్వం నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లో డ్రైనేజీలు మురుగునీటి వ్యవస్థను మెరుగుపరచాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో దాసరి కృష్ణ,బూర్గుల రమేష్ గౌడ్,చిల్కానగర్ మాజీ కౌన్సిలర్ రాజ్యలక్ష్మి, బొల్లం లక్ష్మణ్, బీఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంజయ్ జైన్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వంజరి సంతోష్, ఎయిమ్స్ చైర్మన్ షబ్బీర్ అలీ, భాను గౌడ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ సాయిబాబా, మల్లేష్ యాదవ్, శ్రావణ్ కుమార్, కడమంచి వెంకటేష్, ఆకాష్, ఆమీర్, పవన్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కమిటీలు నియామకం



బీరుపూర్, మే16 (ప్రజపాలన ప్రతినిధి): బీరుపూర్ మండల్ రేకులపల్లి గ్రామంలో జరుగబోయే పల్లె నిద్ర కార్యక్రమం గురించి చర్చించిన అనంతరం బీఆర్ఎస్ గ్రామ కమిటీలను వేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నారపాక రమేష్ గ్రామ సర్పంచ్ ఎలగందుల లక్ష్మీఅశోక్ మండల ఉపాధ్యక్షుడు జక్కినపల్లి శ్రీనివాసరావు కొండపెల్లి అజిత్ రావు మేడి రాజన్న జాడి నాగేష్ శనిగారపు గంగాధర్ జెల్ల రాజేష్ పంజాల సాయికుమార్ సదాల వంశీ నరేందర్ తాటిపల్లి దుబ్బయ్య వెంకటేష్ శంకర్ లింగయ్య రాయలింగు మల్లయ్య నర్సయ్య సత్తన్న నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డెంగ్యూవ్యాధిపై అవగాహన కల్గి ఉండాలి

**ఎంపీపీ మొండెం లలిత, ఎంపీడీఓ సిలార్ సాహెబ్**




మధిర నే 16 ప్రజాపాలన ప్రతినిధి: జాతీయ డెంగ్యూవ్యాది నివారణ దినోత్సవం సందర్బంగా మంగళవారం ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల ఆదేశాల మేరకు పిహెచ్సి దెందుకూరు వైద్యులు డా పృథ్వి , పారామెడికల్ సిబ్బంది ఆధ్వర్యంలో దెందుకూరు మధిర టౌన్ మడుపల్లి ప్రాంతాల్లో ప్రజలకు డెంగ్యూ వ్యాది నివారణ దోమలు పుట్టకుండా కుట్టకుండా ప్రతిఒక్కరు బాధ్యత కల్గి ఉండాలి అని మధిర మండల ఎంపీపీ మొండెం లలిత ఎంపీడీఓ సిలార్ సాహెబ్ అన్నారు. మంగళవారం ఉదయం టీవీఎం స్కూల్ జరుగుచున్న సీఎం కప్ ఆటల పోటిల్లో పాల్గొన్న క్రీడాకారులుకు పిహెచ్సి మధిర -1పల్లె దవఖానా వైద్యురాలు డా హేమలత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డెంగ్యూ వ్యాది చిత్ర పటాన్ని అవగాహన నిమిత్తం ప్రదర్శించి నారు. అనంతరం డెంగీ వ్యాది కర పత్రాలు పంపిణి చేసినారు. అదే విధంగా క్రీడాకారులు సౌకర్యర్థం పిహెచ్సి తరపున ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి సేవలు అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఇఓ వై ప్రభాకరరావు హెచ్ఇఓ గోవింద్ హెచ్ఎస్ సుబ్బలక్ష్మి హెచ్ఎస్ లంకా కొండ య్య ఎఎన్ఎమ్ వై లక్ష్మి జె విజయలక్ష్మి హెల్త్ అసిస్టెంట్ లు గుర్రం శ్రీనివాస్ నాగేశ్వరావు మహా దేవపురం మాజీ సర్పంచ్ మొండెం వెంకయ్య, మధిర సేవా సమితి నిర్వహకులు పల్లపోతుల ప్రసాదరావు, వినాయకగుడి చైర్మన్ బాణాల శంకరచారీ ఆశ కార్యకర్తలు క్రీడాకారులు పి ఇ టి లు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడలు విజేతలకు మెమొంటో, షీల్డ్ బహుకరణ



మధిర మే 16 ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సీఎం కప్ 2023 క్రీడలను ఎంపీపీ మెండం లలిత ఆధ్వర్యంలో మధిర మండలం ఈవీఎం పాఠశాలలో నిర్వహిస్తున్న నేపథ్యంలో మంగళవారం రెండో రోజు సీఎం కప్ క్రీడలను భాగంగా కబాడ్డి పోటీలను రూరల్ ఎస్సై శ్రీధర్ ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని అనంతరం ఎస్సై మాట్లాడుతూ క్రీడలు మనిషి జీవితంలో శారీరిక దృఢత్వంతో పాటు, మానసిక ఉత్సాహానికి ఎంతో ద్రోహదపడతాయని క్రీడలను ప్రోత్సహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ ద్వారా మరింత విస్తరింప చేస్తుందని ఎస్ఐ అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మరో ముఖ్య అతిథి తాసిల్దార్ రాజేష్ మాట్లాడుతూ నీతోనే కాదు క్రీడల ద్వారా కూడా విద్యార్థులు బంగారు భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవచ్చని క్రీడల్లో కామెంట్ ప్రాముఖ్యత కలవారికి రాష్ట్రీయ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు లభిస్తుందని తాసిల్దార్ అన్నారు. అనంతరం క్రీడల్లో విజేతలైన వారికి మెమెంటో మరియు సీఎం కప్పును ఎస్ఐ, తాసిల్దార్ , ఎండిఓ సిలార్ సాహెబ్ ,ఎంఈఓ వై ప్రభాకర్ చేతుల మీద అందించారు. సీఎం కప్ క్రీడల్లో పాల్గొనే విద్యార్థులకు ఆరోగ్య సమస్యలను తలెత్తినట్లయితే ప్రథమ చికిత్స నిమిత్తం వైద్య శాఖ నుండి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు విజయ భాస్కర్, బీఖం, చైతన్య, రాము, వేణు, అపర్ణ, రమాదేవి, ప్రవీణ్, కృష్ణ, వెంకట్, వెంకట్రావు, సైదులు, వెంకటేష్, సీనియర్ నాయకులు మెండె%శీ% వెంకయ్య, రామాలయం చైర్మన్ పల్లెపోతు ప్రసాదరావు, శివాలయం చైర్మన్ బాణాల శంకరాచారి, ఐబి బాలస్వామి, ఆర్ ఐ జై కృష్ణ, ఎంపీడీవో సిబ్బంది శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

# లావని పట్టా భూముల్లో రిసార్ట్ లా..?

**- అధికారుల కళ్ళు మూసుకుపోయాయా**

**- బిఎస్పీ పార్టీ వికారాబాద్ అసెంబ్లీ ఇంచార్జీ క్రాంతి కుమార్**



వికారాబాద్ బ్యూరో 16 మే ప్రజా పాలన : వికారాబాద్ జిల్లా సర్పన్ పల్లి గొట్టిముక్కల శివారులో కొంతమంది రైతులకు కేటాయించిన లావని పట్టా భూములలో కొందరు రాజకీయ నాయకులు వ్యాపారస్తులు కలిసి అమాయకులైన రైతులను మభ్యపెట్టి వ్యాపారాలు కొనసాగిస్తుంటే అధికారులు పాలకులు మౌనంగా ఉండటంలో ఆంతర్యం ఏమిటని బహుజన్ సమాజ్ పార్టీ వికారాబాద్ అసెంబ్లీ ఇంచార్జ్ గొర్ల కాడి క్రాంతి కుమార్ ప్రశ్నించారు. మంగళవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ..సర్పన్ పల్లి,గొట్టి ముక్కల గ్రామాల పరిధిలోని లావని పట్టా భూమిని నాలుగు సంవత్సరాలకు గాను లీజ్ అగ్రిమెంట్ రాసుకొని రిసార్ట్ లు నిర్మించి లక్షల రూపాయల్లో వ్యాపారాలు చేసుకుంటూ లావని పట్టా రైతులకు మాత్రం సంవత్సరానికి 20వేలు చొప్పున చెల్లిస్తున్నారు. అయితే ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా కలెక్టర్ కు, స్థానిక శాసనసభ్యుడికి మా విన్నపం ఏమనగా మాకు కూడా ఇలాంటి ప్రభుత్వ భూమిని వ్యాపారం చేసుకోవడానికి కొంత భూమిని ఇవ్వవలసిందిగా మనవి చేయుచున్నాము. పంట పండని భూమిని రైతులకు కేటాయించి, స్థానిక ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి, వ్యాపారస్తులకు వత్తాసు పలకాల్సిందిగా రైతులను బెదిరిస్తూ లావని పట్టా భూముల్లో అక్రమ వ్యాపారాలు చేస్తుంటే అధికారులు, పాలకులు ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు.ఇందుకు సంబంధించి అనేక మార్లు పత్రికా కథనాలు వెలువడిన అధికారులు ఎలాంటి చలనం లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. ప్రస్తుతం ఈ రిసార్ట్ లో పంచాయతీ వికారాబాద్ లో చర్చనీయాంశంగా మారినప్పటికీ ఎవరు ఆ వంక కన్నెత్తి చూడటం లేదంటే దాని వెనుక అధికార పార్టీ కి చెందిన పెద్ద వ్యక్తులే ఉన్నారు అనుకోవడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. లావని పట్టా భూములను ప్రైవేటు వ్యాపారాలకు ఎలా కేటాయిస్తున్నారు. భూమిలేని నిరుపేద రైతులకు చెందాల్సిన లావని పట్టా భూమి వ్యాపారస్తుల చేతిలోకి ఎలా వెళ్తుంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ దీని మీద వెంటనే స్పందించి ఈ అక్రమాలను అరికట్టాల్సిందిగా కోరుతున్నాము.

# కనీస సౌకర్యాలు లేని ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల పైన చర్యలు తీసుకోవాలి



మంచిర్యాల టౌన్, మే 16, ప్రజాపాలన: కనీస సౌకర్యాలు లేని ప్రైవేటు కార్పొరేట్ పాఠశాల ల పైన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారికి మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జుమ్మిడి గోపాల్, క్రాంతి కుమార్ లు మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా కనీస సౌకర్యాలు లేనటువంటి ప్రైవేట్ పాఠశాల ల పైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫైర్ సేఫ్టీ లేకుండా వాణిజ్య సముదాయల లో కనీసం ఆటస్థలం ,లేనటువంటి వాటి పై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. సి బి ఎస్ సి సిలబస్ పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాల ల పైన ప్రత్యక్ష దృష్టి సాధించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పలు ఆందోళన కార్యక్రమాలు చేస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నేషనలిస్ట్ స్టూడెంట్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు జాడి నరేందర్ వంశీ రాజేష్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి: ఎమ్మెల్యే సంజయ్ కుమార్



సారంగాపూర్, మే 16 (ప్రజపాలన ప్రతినిధి): సారంగాపూర్ మండల్ కొనాపూర్ గ్రామంలో సీఎం కఫ్ 2023 క్రీడాల పోటీలను ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఉత్తేజ పరుస్తాయని క్రీడాకారులకు జెర్సీలను అందజేసి క్రీడాకారులు విజయ కేతనం ఎగరేయలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొల జమునశ్రీనివాస్ జెడ్పీటీసీ మేడిపల్లి మనోహర్ రెడ్డి వైస్ ఎంపీపీ సోల్లు సురేందర్ పాక్స్ ఛైర్మెన్లు ఏలేటి నర్సింహారెడ్డి మల్లారెడ్డి కో-ఆప్షన్ అమీర్ శేకర్ గౌడ్ ఎంపిడిఓ రాజేందర్ ఎస్ఐ మనోహర్ రావు ఎంఈఓ భీమయ్య సర్పంచులు ఆకుల జమున పల్లికొండ రమేష్ బొడ్డు రాజన్న ఎంపీటీసీలు ఉప సర్పంచులు వివిధ గ్రామాల సర్పంచులు పిఈటిలు గ్రామ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధారూర్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షునిగా శ్రీకాంత్ రెడ్డి

**వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**



వికారాబాద్ బ్యూరో 16 మే ప్రజా పాలన : ధారూర్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షునిగా ఎబ్బనూర్ గ్రామ సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డిని ఎన్నుకున్నారని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ధారూర్ మండలానికి సంబంధించిన సర్పంచులు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజు నాయక్ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు అందరూ కలిసి ఏకగ్రీవంగా ఎబ్బనూర్ గ్రామ సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డిని మండల సర్పంచుల సంఘం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ ఆనంద్ దారూర్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన ఎబ్బనూర్ సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు.

## బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి బైక్ ర్యాలీగా బయలుదేరిన కార్పొరేటర్ యుగంధర్ రెడ్డి



మేడిపల్లి, మే16 (ప్రజాపాలన ప్రతినిధి) :పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్శ్రీ పలని కన్వెన్షన్ లో నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి 11వ డివిజన్ కార్పొరేటర్ మద్ది యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో డివిజన్ నుండి పార్టీ పెద్దలు, నాయకులు, మహిళలు, కార్యకర్తలు, కాలనీ వాసులు పెద్దఎత్తున బైక్ ర్యాలీగా వెళ్లి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ఆత్మీయ సభకు ముఖ్య అతిథులుగా కార్మికశాఖ మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి, రైతు బంధు సమితి రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొని కార్పోరేషన్ ఆభివృధి పనులగురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అద్యక్షుడు అశోక్ రెడ్డితో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## డివిజన్లోని అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ శ్రీవాణి



మేడిపల్లి, మే16 (ప్రజాపాలన ప్రతినిధి) : రామంతాపూర్ డివిజన్ రామ్ శంకర్ నగర్లో జరుగుతున్న ఓపెన్ నాలా పనులను స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు పరిశీలించారు. పనుల నాణ్యతలో ఎక్కడ తగ్గకుండా వీలైనంత త్వరగా ప్రజలకు ఇబ్బంది కాకుండా పూర్తి చేయాలని కార్పొరేటర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఈ నాగేందర్, డివిజన్ అధ్యక్షులు బండారు వెంకటరావు, వర్క్ ఇన్స్పెక్టర్ మహేందర్, నాయకులు పడిగం నాగేష్, పర్రి శ్రీనివాస్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## రెండో రోజు ప్రారంభమైన సీఎం కప్ క్రీడలు

**క్రీడాకారులను పరిచయం చేసుకున్న రూరల్ ఎస్సై శ్రీధర్**



మధిర మే 16 ప్రజా పాలన ప్రతినిధి: రెండు రోజులు పాటు సీఎం కప్ పోటీలు మధిర మండలం ఈవీఎం పాఠశాలలో నిర్వహిస్తున్న నేపథ్యంలో మంగళవారా%శీ% రెండో రోజు సీఎం కప్ క్రీడలను ఎంపీపీ మొండెం లలిత ఆధ్వర్యంలో కబాడ్డి పోటీలను ప్రారంభించారు. అనంతరం రూరల్ ఎస్సై శ్రీధర్ క్రీడాకారులను రూరల్ పరిచయం చేసుకొని వారు మాట్లాడుతూ క్రీడలు మనిషి జీవితంలో శారీరిక దృఢత్వంతో పాటు, మానసిక ఉత్సాహానికి ఎంతో ద్రోహదపడతాయని క్రీడలను ప్రోత్సహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ ద్వారా మరింత విస్తరింప చేస్తుందని ఎస్ఐ అన్నారు. ఎండిఓ సిలార్ సాహెబ్ ,ఎంఈఓ వై ప్రభాకర్, పి యు టి లు విజయ భాస్కర్, బీఖం, చైతన్య, రాము, వేణు, అపర్ణ, రమాదేవి, ప్రవీణ్, కృష్ణ, వెంకట్, వెంకట్రావు, సైదులు, వెంకటేష్, సీనియర్ నాయకులు మెండె%శీ% వెంకయ్య, రామాలయం చైర్మన్ పల్లెపోతు ప్రసాదరావు, శివాలయం చైర్మన్ బాణాల శంకరాచారి, తదితరులు ఉన్నారు.

## మిషన్ భగీరథ నీటిని వాడుకునే దాని కంటే ఎక్కువ నీరు వృధా

**ప్రమాదకర ట్రాన్స్ఫుర్మర్ చుట్టూ కంచె ఏర్పాటు చేయాలి**
**10వ వార్డు అభివృద్ధికి 10 లక్షలు మంజూరు**
**లక్ష్మీనగర్ తండా , చెంచుపల్లి , అనంతగిరి పల్లిలో మీతో నేను**
**వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**



వికారాబాద్ బ్యూరో 16 మే ప్రజాపాలన : మిషన్ భగీరథ నీటిని వాడుకునే దానికంటే ఎక్కువ నీరు వృధా అవుతుందని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 10వ వార్డుకు చెందిన లక్ష్మీ నగర్ తండా చెంచుపల్లి అనంతగిరిపల్లి లో మీతో నేను కార్యక్రమంలో భాగంగా వార్డు కౌన్సిలర్ ఆంగోతు దేవి రెడ్యానాయక్ అధ్యక్షతన బిఆర్ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్ భరత్ ఆధ్వర్యంలో ప్రజాక్షేత్రంలోని సమస్యలను తెలుసుకొనుటకు గల్లి గల్లి తిరిగారు. 322 మందికి పెన్షన్లు వస్తుండడం విశేషమని కొనియాడారు. రైతుబంధు కింద 4 కోట్లు, రైతుబీమా కింద 20 లక్షలు వచ్చాయని సంబంధిత అధికారులు సభాముఖంగా తెలిపారు. హనుమాన్ టెంపుల్ దగ్గర సిసి రోడ్డు నిర్మాణం త్వరలో చేయిస్తామని హామీ ఇచ్చారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాల్సి ఉందని పేర్కొన్నారు. 72 మందికి కళ్యాణ లక్ష్మీ షాదీముబారక్ వస్తున్నదని వివరించారు. పట్టణ ప్రగతిలో పాడుబడిన ఇండ్లను తొలగించకపోతే విషపురుగులకు ఆవాస కేంద్రాలుగా మారుతాయని హెచ్చరించారు. ప్రమాదకర ట్రాన్స్ఫార్మర్ చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని సంబంధిత విద్యుత్ ఏఈకి ఎమ్మెల్యే సూచించారు. పాత విద్యుత్ స్తంభాల ను తొలగించి కొత్త వాటిని ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు.పదవ వార్డులో సీసీ రోడ్లు అండర్ డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొండేటి కృష్ణ, చిట్యాల అనంత్ రెడ్డి, గోపాల్ ముదిరాజ్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి బూరుగు పల్లి అనంత్ రెడ్డి మునిసిపల్ కమీషనర్ శరత్ చంద్ర ఆర్ఐ సురేష్ శివారెడ్డీపేట్ పిఏసిఎస్ వైస్ చైర్మన్ గడ్డమీది పాండు ముదిరాజ్ లింగం శ్రీనివాస్, రజనీకాంత్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతులను అన్నివిధాల ఆదుకుంటాం..

**మిల్క్ యూనియన్ చైర్మన్ ఆంజనేయులు..**



తల్లాడ, మే 16 (ప్రజాపాలన న్యూస్): తిరువూరు క్లస్టర్ పరిధిలోని తల్లాడ మండలం కుర్నవల్లి సొసైటీని సందర్శించి సంఘ అధ్యక్షురాలు, పాలకవర్గ సభ్యులు, పాడి రైతులతో సమావేశమైన కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమకి ఆంధ్ర –తెలంగాణ బేధం లేదని, అందరితో సోదరభావం ఉన్నాం అని సంక్షేమ పథకాల అమలు లో ఎలాంటి ప్రాంతీయ బేధాలు లేవన్నారు. కావున రైతుల అందరూ పాడి పరిశ్రమ అభివృద్ధిలో తమ వంతు కృషి చేయాలని సంక్షేమ పథకాలు అందుకోవాలని తెలియపరిచారు. పాడి రైతులకి 78 నుంచి 80 రూపాయల రేటు పెంచడం జరిగిందని,రైతులకు ఇచ్చు 15% బోనస్,కల్యాణమస్తు, క్షీరబంధు, ప్రతిభ లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు ఉపయోగించుకోమని తెలియజేసారు. రైతులు కూడా సకాలంలో పాడిపశు లకు ఇన్సూరెన్స్ చేయించుకోవడం వల్ల మేలు జరుగుతుందని, దాణా కూడా తడి,పొడిగా గేదలు పెట్టుకోవాలని, ససేమన్ కూడా రైతులు వద్ద కేవలం 50 రూపాయల తీసుకోని ,300 రూపాయలు యూనియన్ ద్వారా సబ్సిడీ మీద అందించడం జరుగుతుందన్నారు. నత్తల టాబ్లెట్ సకాలంలో గేదెలకే పెట్టడం వల్ల గేద ఆరోగ్యానికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ తుమ్మల యాదగిరి రెడ్డి ఆశాయ సాధనకై కృషి చేద్దాం

**గోరెంకల నర్సింహ్మా సిపిఎం జిల్లా నాయకులు**



ఇబ్రహింపట్నం మే 16 ప్రజాపాలన ప్రతినిధి :కామ్రేడ్ తుమ్మల యాదగిరి రెడ్డి గారి 28 వర్ధంతి సభ రాత్రి తిప్పాయిగూడ సిపిఎం గ్రామ శాఖ అధ్వర్యంలో జరిగింది. పార్టీ మండల కమిటీ సభ్యులు అవుల యాదయ్య అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గోరెంకల నర్సింహ్మా హాజరై తుమ్మల యాదన్న చిత్రపటానికి పుల మాలలు చేసి జోహార్లు అర్పించి అయిన మాట్లాడుతూ కామ్రేడ్ తుమ్మల యాదగిరి రెడ్డి గారిని 1995 మే 15 తేదిన కాంగ్రెస్, మాతోన్మాద బిజెపి గుండాలు, కలిసి హత్య చేసారని హత్యలతో ఎర్ర జెండాను ఆపాలని చూసారని కానీ ఎర్ర జెండాను ఆపడం ఎవడబ్బతరం కాదని యాదగిరి రెడ్డిని హత్య చేసి 28 సంవత్సరాలు గడిచిన ఇప్పటికీ తిప్పాయిగూడలో ఎర్ర జెండాలు ఎగురుతున్నాయి అంటే అది ఎర్రజెండకు ఉన్న గొప్పతనమని కొనియాడారు. దేశంలో బిజెపి మనుషులను మతాలతో,కులాలతో చీల్చి మత విద్వేషాలను రెచ్చగొట్టే తన బ్రహ్మనిజం వాదాన్ని స్థిరీకరించేందుకు కుట్రలు చేస్తుందని విమర్శించారు తెలంగాణ రాష్ట్రంలో కూడా అధికారంలోకి రావాలని చుస్తుందాన్నారు అలాంటి ప్రయత్నాలు ఇక్కడ జరగ వాని ఎర్రజెండా అడ్డుకుంటుందని హెచ్చరించారు. యాదన్న కలలు గన్న పేదల రాజ్యం రావాలంటే మనం ప్రజలలో మమేకమై ఉండాలని వారి సమస్యలు పరిష్కారం కొరకు నిరంతరం కృషి చేసినప్పుడే యాదన్నకు ఘనమైన నివాళి అర్పించినట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు అవుల యాదయ్య, శాఖ కార్యదర్శి బుర్రి సుధాకర్, తుమ్మల అమృతమ్మ,సంజీవరెడ్డి, మారమోని ఐలయ్య,జిడిమొడ్ల గాలయ్య,గోరెంకల మాధవి,అవుల కిష్టయ్య బోయ బుగ్గయ్య,వలిగొండ నర్సింహ్మా, ఒగ్గు వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల్లో మార్పు మొదలైంది వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఓటమి తప్పదు: సూరంశెట్టి కిషోర్

మధిర, మే 16 ప్రజాపాలన ప్రతినిధి: మండలంలో హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా మంగళవారం మాటూరు బీసీ కాలనీలో మాటూరు గ్రామ శాఖ అధ్యక్షుడు లిఎక్కిటెల కృష్ణారావులి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటి ఇంటికి తిరుగుతూ.. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని



తెలుపుతూ రాహుల్ గాంధీ గారి సందేశాన్ని మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై రూపొందించిన కరపత్రాన్ని ప్రజలకు అందించారు. ఈ సందర్భంగా మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిసూరంశెట్టి కిషోర్ మాట్లాడుతూ... నీళ్లు, నిధులు, నియామకాలు అనే నిదానంతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం తెచ్చుకోవడం జరిగిందని, కానీ కేవలం ఇప్పుడు కేసీఆర్ కుటుంబానికి నీళ్లు,నిధులు, నియామకాలు అన్నీ ఉన్నాయని ఆయన అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో దొంగలపాలన, దొరలపాలన నడుస్తుందని, ప్రజాస్వామ్యం అంటే లెక్కలేదని, దళితులను ముఖ్యమంత్రి చేస్తానని చెప్పిన కేసీఆర్ తెలంగాణ వచ్చిన తర్వాత 18% ఉన్న దళితులకు ఒక్క మంత్రిపదవి మాత్రమే ఇచ్చాడని, కనీసం 1% కూడా లేని కేసీఆర్ వర్గానికి చెందిన వారికి నాలుగు మంత్రిపదవులు ఉన్నాయని, ప్రజల సొమ్ము ప్రజలకు చెందే విధంగా కాంగ్రెస్ పార్టీ లియూత్ డిక్లరేషన్లి చేసిందని, గతంలో వరంగల్లులో రైతు డిక్లరేషన్ చేశామని, కాంగ్రెస్ పార్టీ చెప్పింది చేసి తీరుతుందని ,రాష్ట్రంలో కెసిఆర్ తొమ్మిదేళ్లుగా ప్రజలను మోసం చేస్తున్నాడని ,కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరుస్తుందని లితెలంగాణ రాష్ట్రం వస్తే చదువుకున్న యువకులకు ఉద్యోగాలు వస్తాయని తెలంగాణ తెచ్చుకుంటే ఇప్పుడు యువకులు అందరూ నిరుద్యోగులుగా మిగిలిపోయారనిలి, నిరుద్యోగుల కోసం కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ యువ సంఘర్షణ సభలో యూత్ డిక్లరేషన్ చేసిందని లికాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే 2లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు లిదారా బాలరాజులి మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు లిదుంప వెంకటేశ్వర్ రెడ్డిలి సర్పంచ్ లిపులి బండ్ల చిట్టిబాబులి మండల బీసీ సెల్ అధ్యక్షుడు లిచిలువేరు బుచ్చి రామయ్యలి కాంగ్రెస్ సీనియర్ నాయకులు లికర్నాటి రామారావులి పట్టణ కాంగ్రెస్ నాయకులు లిబిట్రా ఉద్దండయ్యలి లిజమీల్ భాష మైలవరపు చక్రిలి మరియు మాటూరు గ్రామ కాంగ్రెస్ నాయకులు బోర్ర శీను, కోలా శంకర్రావు, మేడిశెట్టి శ్రీనివాసరావు, కొంగల ప్రసాద్, పుట్ట పుల్లారావు, కొంగల భాస్కరరావు, మేడిశెట్టి వెంకటనారాయణ, ఇటికల శీను, బొర్రా రాము, పుట్ట అబ్రహం, పుట్టా ఏసుదాస్, మొదలగువారు పాల్గొన్నారు.

## 18 న జరగనున్న ఓబిసి సమ్మేళనానికి సంపూర్ణ మద్దతు: ఓబిసి సెంట్రల్ కమిటీ చైర్ పర్సన్ ఎం. భాగ్యలక్ష్మి



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి):తెలంగాణ జనాభాలో 52 శాతం ఉన్న బీసీలు రాజ్యాధికారంలో భాగస్వాములు కావాలని,18 న బీజేపీ ఆధ్వర్యంలో జరిగే ఓబిసి సమ్మేళనానికి ఓబిసి సెంట్రల్ కమిటీ సంపూర్ణ మద్దత్తు పలుకుతుందని తెలిపారు ఓబిసి సెంట్రల్ కమిటీ చైర్ పర్సన్ ఎం.భాగ్యలక్ష్మి.సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఓబిసి సెంట్రల్ కమిటీ ప్రతినిధుల మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ కేంద్రం నుండి అనేక పథకాలు వస్తున్నా రాష్ట్రంలో అమలు చేయక పోవడం బాధాకరం అన్నారు. కేంద్రం కొట్లాది రూపాయలు వెచ్చించి ఓబిసి లకు అనేక సంక్షేమ పథకాలు ఇస్తున్నప్పటికి రాష్ట్రం వాటిని అమలు చేయట్లేదన్నారు.ఓబిసి లకు జరుగుతున్న అన్యాయాన్ని ఓబిసి సెంట్రల్ కమిటీ ఎప్పుడు ప్రశ్నిస్తుందన్నారు. క్రిమి లేయర్ లతో ఓబిసి లను ఇబ్బంది పెట్టొద్దన్నారు.ప్రధాన మంత్రి బిసియేనని బీసి లకు ఎన్నో పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నారని, బీసి చట్టబద్ధత కల్పించిన ఘనత ఆయనదే అన్నారు. కేంద్రంలో మంత్రిత్వ శాఖలలో బీసిలే ఎక్కువగా ఉన్నారని, బీసి మహిళలకు కేంద్రం అగ్ర పీఠం వేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఓబిసి లకు న్యాయం చేయాలన్నారు.బీసీల కుల జనగణన ఎప్పుడో జరిగిందని, కొన్ని దశాబ్దాల నుండి బీసీలు ఎంతమంది ఉన్నారో గణన జరగలేదన్నారు.నాగోల్ లోని శుభం కన్వేన్షన్ సెంటర్ లో బీజేపీ నిర్వహిస్తున్న ఓబిసి సమ్మేళనానికి మద్దత్తు ప్రకటిస్తున్నామని తెలిపారు, రాష్ట్ర ముఖ్యమంత్రి బీసి లకు అన్యాయం చేస్తున్నాడని, అత్యంత వెనుకబడిన కులాలైన బీసి లకు న్యాయం చేయాలన్నారు.రానున్న ఎన్నికలలో బీసి వ్యతిరేకులకు బుద్ధి చెపుతామన్నారు.బీసిలను నిర్వీర్యం చేసే ప్రయత్నాలు మానుకోవాలన్నారు.ఓబిసి సమ్మేళనానికి పెద్ద ఎత్తున హాజరు కావాలని బీసి సంఘాలకు పిలుపునిచ్చారు.ఓబిసి నాయకుడు సురేందర్ మాట్లాడుతూ హెచ్ ఎం టి,ప్రాగా టూల్స్ కు చెందిన 300 మంది రిటైర్డ్ ఉద్యోగుల పి ఎఫ్, గ్రాట్యూటి కేంద్రం ఇవ్వట్లేదని, రాష్ట్ర ప్రభుత్వం అయినా ఇచ్చి బీసి లపై కరుణ చూపించాలన్నారు.ఈ సందర్బంగా తమ ప్రధాన డిమాండ్లు క్రిమి లేయర్ ను 30 లక్షలకు పెంచాలని, తక్షణమే బీసీలకు కేంద్రం లో మంత్రిత్వ శాఖ, బీసి ల కుల జనగణన చేపట్టాలని ఎం. భాగ్యలక్ష్మి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు రచ్చ శ్రీను,జయప్రకాశ్, కాదురి అచ్చయ్య,ఉప్పరి చిన్నయ్య, సురేందర్. రమేష్,సువర్ణ, తిరుమల, పరమేష్, శైలజ, శివ రాజ్ పాల్గొన్నారు.

## సంకేపల్లి గూడ పంచాయతీని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతా: పట్నం అవినాష్ రెడ్డి

ప్రజాపాలన ప్రతినిధి షాబాద్లొ సంకేపల్లి గూడ పంచాయతీని మండలంలోనే ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతా నని జెడ్పిటీసీ పట్నం అవినాష్ రెడ్డి అన్నారు.షాబాద్ మండలం సంకీపల్లి గూడా పంచాయతీ పరిధిలోని శేరిగూడ గ్రామంలో రూ. 5 లక్షల నిధులతో చేపట్టిన యూజీడీ పనులను పట్నం అవినాష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంకేపల్లి గూడ పంచాయతీ ఏర్పాటు కోసం అప్పట్లో మంత్రిగా డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ఎంతో కృషి చేశారని అనంతరం



గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం ఇప్పటి వరకే దాదాపు 60 లక్షల నిధులను అందించామని ఎన్ని నిధులైన అందిస్తామని వెల్లడించారు. సర్పంచ్ కుమ్మరి దర్శన్, ఉప సర్పంచ్ మల్లాపురం రాజేందర్ రెడ్డి, వార్డు సభ్యులు చీమల నర్సింలు, ఎంపీటీసీ చెన్నయ్య, సీనియర్ నాయకులు వెంకటయ్య, నర్సింలు, జగదీష్, పంచాయతీ సెక్రెటరీ అరుణ తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో జాతీయ డెంగ్యూ దినోత్సవం ర్యాలీ




జన్నారం, మే 16, ప్రజాపాలన: జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా ప్రధాన రహదారిపై ప్రభుత్వ వైద్య అధికారి డాక్టర్ ఉ మాశ్రీ ఆస్పత్రి సిబ్బందితో భారీ ర్యాలీ నిర్వహించారు. మంగళవారం మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రి నుండి వీధులు మ్నొదులుకొని ప్రధాన రహదారిపై ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందితో ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దోమల నివారణ పరిసరాల పరిశుభ్రత గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇంటి చుట్టూ నీరు నిల్వ ఉంటే దోమలు పెరిగే అవకాశం ఉందని వారన్నారు. మురుగునీరు చేరకుండా చూసుకోవాలన్నారు. ఆరోగ్యంగా ఉండడానికి దోమతెరలను వాడాలని చూపించారు. దోమలు ఈగలు చేరడం వలన డెంగ్యూ, మలేరియా ఇలాంటి ప్రాణాంతకరమైన వ్యాధులు సంభవించే ప్రమాదం ఉందని వారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గంగాదేవి, సి హెచ్ ఓ రమేష్, పి హెచ్ ఎన్ దీవెన, సూపర్వైజర్ చంద్ర లీల, హెల్త్ అసిస్టెంట్ కమలాకర్, రషీద్ ఖాన్, రాంబాబు, పోచయ్య, అపరంజి, వైద్య సిబ్బంది, ఆశాలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించి రూ.10,000/- ప్రోత్సాహకాలను అందించిన యాచారం మండల మాజీ ఎంపిపి రాచర్ల వెంకటేశ్వర్లు





ఇబ్రహింపట్నం మే తేది 16 ప్రజాపాలన ప్రతినిధి: యాచారం మండలం, నంది వనపర్తి గ్రామంలో ఇటీవల ప్రకటించిన పదవ తరగతి విద్యార్థులు 10/10, సాధించిన 9.5/10 సాధించిన నలుగురు విద్యార్థులకు తన వంతుగా ?10,000/– అందించిన లిమండల మాజీ ఎంపీపీ శ్రీ రాచర్ల వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ విద్యార్థులు తన తల్లిదండ్రులకు, గ్రామానికి, మండలానికి మంచి పేరు తీసుకు రావాలని కొనియాడారు, విద్యార్థులకు భవిష్యత్ లో కూడా అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిహెచ్ఎస్ నందివనపర్తి ప్రధానోపాధ్యాయులు రమావత్ కిషన్, వివిధ ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, బోజయ్య మరియు నాయకులు పోలమోని రామకృష్ణ యాదవ్, నర్రే శ్రీశైలం, నర్రే భాష, షాహిద్,బాబర్,కుర్షిద్, వెంకటేష్, రాములు,జంగయ్య, యాదగిరి, శివ లింగం, ప్రశాంత్, శ్రీకాంత్, రవి, యాదయ్య, రాజు, మల్లేష్, సాజిద్, పాల్గొన్నారు.

## వాకర్స్ క్లబ్బు ఆధ్వర్యంలో బాల కోటేశ్వరరావు జన్మదిన వేడుకలు



మధిర మే 16 ప్రజాపాలన ప్రతినిధి: మధిరలో గత 20 సంత్సరాలుగా కలయిక వాకర్స్ క్లబ్ ని తన బుధస్కందాలపై వేసుకొని విజయవంతంగా ముందుకి నడిపిస్తున్న లికలయిక క్లబ్ అధ్యక్షులు ఇరుకుళ్ళ బాలకోటేశ్వరరావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కలయిక వాకింగ్ సభ్యులు ఈ సందర్బంగా ప్రముఖ న్యాయవాది వాకింగ్ సభ్యులు దిరిశాల జగన్మోహన్ రావు మాట్లాడుతూ... అధ్యక్షులు బాలకోటేశ్వరరావు ఆధ్వర్యంలో మన క్లబ్ సభ్యులందరిని ప్రతి నెల ఏదోవక యాత్రకు తీసుకొని వెళ్తూ మన సభ్యులందరిని ఒక కుటుంబంలాగా చూసుకుంటున్న అధ్యక్షులు బాలు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు మన మరొక సభ్యులు లికాజా రమణ దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేసినారు, ఈ కార్యక్రమం లో క్లబ్ సభ్యులు లివాసంశెట్టి కోటేశ్వరరావు, కాజా శ్రీనివాసరావు, నంబూరి శ్రీహరి, వేమూరి సునీల్ కుమార్, అప్పన లక్ష్మి నారాయణ, పరాంకుశం శ్రీనివాసరావు, వంగూరి గోపి, నాగుబండి వంశీ, తమ్మారపు శ్రీనివాసరావు, కుడుదుల వెంకన్న, రంగిశెట్టి శ్రీనివాసరావు, చిట్టెల శేషు, నేరెళ్ల శ్రీనివాసరావు, మైలవరపు భద్రం, టైలర్ రమేష్, కేతేపల్లి శ్రీనివాసరావు,నాళ్ల నారాయణ, కరెంట్ రెడ్డి,లి సభ్యులందరు పూల బొకేలతో శుభాకాంక్షలు తెలియజేసారు, లిఈ పూల బొకేలు క్లబ్ సభ్యులు వంగూరి గోపి, తమ్మారపు శ్రీనివాసరావు స్వయంగా తయారు చేసి శు భాకాంక్షలు తెలియజేసారులి అనంతరం కాజా రమణ క్లబ్ సభ్యులందరికి లిఅల్పాహారం ఏర్పాటు చేసారు.

# సినిమాస్కోప్

## "పుష్ప 2" షూట్ పై లేటెస్ట్ బజ్.!




ప్రస్తుతం పాన్ ఇండియా సినిమా భారీ సెన్సేషనల్ హైప్ ఉన్న క్రేజీ సీక్వెల్ చిత్రాల్లో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా రష్మికా మందన్నా హీరోయిన్ గా దర్శకుడు సుకుమార్ తెరకెక్కిస్తున్న భారీ పాన్ ఇండియా సినిమా "పుష్ప 2 ది రూల్" కూడా ఒకటి. మరి ఫస్ట్ గ్లింప్స్ తో అయితే మాసివ్ క్రేజ్ ని సొంతం చేసుకున్న ఈ సినిమా షూటింగ్ ఇప్పుడు బ్రిస్క్ పేస్ లో అయితే తెరకెక్కుతుంది. ఇప్పుడు ఒడిశా, మారేడుమిల్లి తదితర ప్రాంతాల్లో పలు కీలక సన్నివేశాలు తెరకెక్కుతూ ఉండగా ఈ షెడ్యూల్స్ కంప్లీట్ అయ్యాక మేకర్స్ నెక్స్ట్ షెడ్యూల్స్ ని ఓవర్సీస్ లో ప్లాన్ చేస్తున్నట్టుగా తెలుస్తుంది. మరి ఇండియా లో షూట్ అనన్తరమ్ అయితే యూరోప్, బ్యాంగ్ కాక్ దేశాల్లో అయితే మేకర్స్ షూట్ చేయనున్నారని తెలుస్తుంది. ఇక ఈ సినిమాని ఆల్రెడీ ఇంటర్నేషనల్ రిలీజ్ కి ఫిక్స్ చేసిన సంగతి తెలిసిందే. వాటిలో చైనా, జపాన్ తో పాటుగా ఇవి కూడా ఒకటని చెప్పొచ్చు.

## సూపర్ స్టార్ తో బాబీ మూవీ ఆగిపోయిందా?



వాల్తేర్ వీరయ్యతో సూపర్ సక్సెస్ అందుకున్న యంగ్ టాలెంటెడ్ డైరెక్టర్ బాబీ నెక్స్ట్ సినిమాని సూపర్ స్టార్ రజినీకాంత్ తో చేయాలని ప్లాన్ చేసుకున్నాడు. ఇప్పటికే చెన్నై వెళ్లి రజినీకాంత్ కి కథ కూడా వినిపించడం జరిగిందంట. అలాగే రజినీకాంత్ కూడా ఈ మూవీ చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడనే ప్రచారం నడిచింది. దిల్ రాజు భారీ బడ్జెట్ తో పాన్ ఇండియా లెవల్ లో ఈ సినిమాని నిర్మించడానికి రెడీ అయ్యారు. ఇక త్వరలో ఈ మూవీకి సంబందించిన అఫీషియల్ ఎనౌన్స్ మెంట్ ఉంటుందని అందరూ భావించారు. అయితే ఊహించని విధంగా జైలర్ మూవీ కంప్లీట్ చేసిన రజినీకాంత్ తన కూతురు ఐశ్వర్య రజినీకాంత్ తో లాల్ సలామ్ మూవీ చేస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ దశలో ఉంది. దీనిని పూర్తి చేసిన తర్వాత లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రజినీకాంత్ నెక్స్ట్ మూవీ స్టార్ట్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇలా వరుస ప్రాజెక్ట్స్ ని లైన్ లో పెట్టుకోవడంతో బాబీతో కమిట్ అయిన ప్రాజెక్ట్ క్యాన్సిల్ అయ్యిందనే మాట వినిపిస్తోంది. పూర్తిగా కారణాలు ఏంటి అనేది తెలియకపోయిన రజినీకాంత్ బిజీ షెడ్యూల్ కారణంగా బాబీ కోసం డేట్స్ అడ్జస్ట్ చేయలేక వదులు కున్నారు అనే మాట వినిపిస్తోంది. దీంతో ఇప్పుడు బాబీ మరల తన ప్రాజెక్ట్ కోసం హీరో వేటలో పడ్డట్లు టాక్ వినిపిస్తోంది. తాజాగా బాలకృష్ణకి కలిసి బాబీ స్టోరీ నేరేట్ చేయడం జరిగిందంట. అయితే బాలయ్య నెక్స్ట్ ప్రాజెక్ట్ బోయపాటి శ్రీనుతో చేయాల్సి ఉంది. దాని తర్వాత ఎన్నికలు వస్తాయి. అసెంబ్లీ ఎలక్షన్స్ పూర్తయిన తర్వాత నెక్స్ట్ ప్రాజెక్ట్ స్టార్ట్ చేసే అవకాశాలు ఉన్నాయి. అలాగే రవితేజని కూడా బాబీ కలిసి కథ చెప్పడం జరిగిందనే మాట వినిపిస్తోంది. మొత్తానికి వాల్తేర్ వీరయ్య లాంటి బ్లాక్ బస్టర్ హిట్ కొట్టిన కూడా బాబీ నెక్స్ట్ మూవీ కోసం ఇప్పటి వరకు హీరో దొరకకపోవడం విశేషం. మరి ఈ ఏడాదిలో ఇంకా టైర్ 2 హీరోలలో ఎవరితో అయిన బాబీ సినిమా స్టార్ట్ చేసే అవకాశం ఉందా అనేది వేచి చూడాలి.

## "విరూపాక్ష" ఓటీటీ డేట్ ఖరారు.!





ఈ ఏడాది టాలీవుడ్ నుంచి వచ్చిన భారీ హిట్ చిత్రాల్లో మెగా సుప్రీం హీరో సాయి ధరమ్ తేజ్ హీరోగా యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ సంయుక్త మీనన్ హీరోయిన్ గా దర్శకుడు కార్తీక్ దండు తెరకెక్కించిన చిత్రం "విరూపాక్ష" కూడా ఒకటి. మరి ఇప్పటికీ థియేటర్లు లో సక్సెస్ ఫుల్ గా రన్ అవుతున్న ఈ చిత్రం అయితే ఇప్పుడు ఓటీటీ డేట్ ఫిక్స్ చేసుకున్నట్టుగా తెలుస్తోంది. ఇక ఈ చిత్రాన్ని దిగ్గజ ఓటీటీ యాప్ నెట్ ఫ్లిక్స్ వారు సొంతం చేసుకోగా ఈ సినిమా అయితే ఇప్పుడు ఇందులో ఈ మే 21 నుంచి అందుబాటులో ఉండనున్నట్టు కన్ఫర్మ్ చేశారు. దీనితో అయితే ఈ అవైటెడ్ సినిమా స్ట్రీమింగ్ డేట్ ఫిక్స్ అయ్యింది అని చెప్పొచ్చు. ఇక ఈ చిత్రానికి అజనీష్ లోకనాథ్ సంగీతం అందించగా బివి ఎస్ ఎన్ ప్రసాద్ నిర్మాణం వహించారు.

## రామ్ - బోయపాటి బడ్జెట్.. మళ్లీ అదే తంతు!



ప్రస్తుతం తెలుగు సినీ ఇండస్ట్రీలో తెరకెక్కుతోన్న చిత్రాల్లో కొన్ని మాత్రమే ప్రకటన సమయం నుంచే సినీ ప్రియులు అందరి దృష్టినీ ఆకర్షించాయి. అలాంటి సినిమాల్లో ఉస్తాద్ రామ్ పోతినేని – మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్లో వస్తున్న మూవీ ఒకటి. వాస్తవానికి వీళ్ల కలయికలో ఎప్పుడో సినిమా రావాల్సి ఉన్నా.. అది లేట్ అవుతూ ఇప్పుడు కార్యరూపం దాల్చింది. రామ్ పోతినేని – బోయపాటి శ్రీను సినిమా బడ్జెట్ గురించి తాజాగా ఫిలిం నగర్ ఏరియాలో ఓ షాకింగ్ న్యూస్ వైరల్ అవుతోంది. దీని ప్రకారం.. ఈ చిత్రానికి అనుకున్న బడ్జెట్ ఎప్పుడో దాటిపోయిందట. ఇప్పుడు జరుగుతోన్న జరగబోయే షూట్ పాటు పోస్ట్ ప్రొడక్షన్ అండ్ ప్రమోషన్స్కు అదనపు మొత్తాన్ని నిర్మాతలు ఖర్చు చేస్తున్నారని గుసగుసలు వినిపిస్తోన్నాయి. అసలు ఈ సినిమాకు బడ్జెట్ ఓవర్ అవడానికి గల కారణాలు కూడా బయటకు వచ్చాయి. ఇందులో ముఖ్యమైన దున్నపోతుల ఫైట్ కొన్ని సాంగ్స్ కోసం వేసిన సెట్లు స్పెషల్ సాంగ్ కోసం ఊర్వశీ రౌటేలాకు ఎక్కువ రెమ్యూనరేషన్ ఇవ్వడం వంటి వాటికి ఎక్కువ ఖర్చు అయిందని తెలిసింది. అలాగే నైట్ షూట్లు ఎక్కువగా ఉండడం వల్ల మరింత బడ్జెట్ పెట్టాల్సి వచ్చిందట. ఇదిలా ఉండగా.. స్టైలిష్ హీరో.. ఊరమాస్ డైరెక్టర్ కలిసి చేస్తోన్న మూవీ కావడంతో దీని కోసం ప్రేక్షకులు అంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రామ్ పోతినేని పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన టీజర్కు అన్ని వర్గాల వాళ్ల నుంచి భారీ స్థాయిలో స్పందన వచ్చింది. ముఖ్యంగా ఇందులో హీరో ఎలివేషన్స్ యాక్షన్ సీక్వెన్సు పవర్ఫుల్ డైలాగ్స్ థమన్ బ్యాగ్రౌండ్ స్కోర్ అన్నింటి కంటే బోయపాటి మార్క్ హైలైట్ అయ్యాయి. ఫలితంగా ఈ సినిమాపై అంచనాలు రెట్టింపు అయ్యాయి. దీంతో ఎంత బడ్జెట్ పెట్టినా నిర్మాతలకు డబ్బులు రావడం ఖాయం అని అంటున్నారు ట్రేడ్ విశ్లేషకులు. ఇక ఈ మధ్య కాలంలో టాలీవుడ్లో వస్తున్న చిత్రాలు చాలా వరకూ ఓవర్ బడ్జెట్ అవుతున్నాయి. దర్శకుల ప్లానింగ్ సరిగా లేకపోవడం వల్లే ఇలాంటి పరిస్థితులు వస్తున్నాయి. ఈ విషయాన్ని ఆ మధ్య ఓ కార్యక్రమంలో సాక్షాత్తూ మెగాస్టార్ చిరంజీవే ప్రస్తావించారు. అయితే కొన్ని చిత్రాలు మాత్రం హిట్ అయి కోలుకున్నా.. మరికొన్ని మాత్రం డిజాస్టర్లుగా నష్టాలను మిగిల్చాయి.

## సుప్రీమ్ హీరో నెంబర్ వన్ రికార్డు



మెగా కాంపౌండ్ నుంచి హీరోలుగా ఎంతో మంది పరిచయం అయ్యారు. అయితే అందులో కొందరేమో తమదైన నటనతో అదిరిపోయే గుర్తింపును సొంతం చేసుకున్నారు. అందులో సుప్రీమ్ హీరోగా పేరు సంపాదించిన సాయి ధరమ్ తేజ్ ఒకడు. ఆ మధ్య వరుస హిట్లతో సత్తా చాటిన అతడు.. యాక్సిడెంట్ వల్ల కొంత కాలం గ్యాప్ తీసుకుని.. ఇటీవలే 'విరూపాక్ష'తో వచ్చాడు. సాయి ధరమ్ తేజ్ హీరోగా.. కార్తీక్ దండు అనే నూతన దర్శకుడు తెరకెక్కించిన సినిమానే 'విరూపాక్ష'. హర్రర్ థ్రిల్లర్ జోనర్లో రూపొందిన ఈ మూవీలో సంయుక్త మీనన్ హీరోయిన్గా నటించింది. టీజర్ ట్రైలర్తోనే అంచనాలను ఏర్పరచుకున్న ఈ చిత్రం.. అత్యంత గ్రాండ్గా విడుదలైంది. అందుకు తగ్గట్లుగానే ఆరంభంలోనే ఈ మూవీ పాజిటివ్ టాక్ను దక్కించుకుంది. మొదటి ఆట నుంచి యూనానిమస్గా మంచి టాక్ తెచ్చుకున్న 'విరూపాక్ష'కు భారీ స్థాయిలో రెస్పాన్స్ లభించింది. దీంతో ఓపెనింగ్స్ భారీగా వచ్చాయి. అదే కంటిన్యూ చేస్తూ ఈ చిత్రం వారం లోపే బ్రేక్ ఈవెన్ టార్గెట్ను కూడా చేరుకుంది. అప్పటి నుంచి లాభాల బాటలోనే పయనిస్తోంది. ఇలా ఇప్పటికే ఈ సినిమా మూడు వారాలను పూర్తి చేసుకుని.. ఫోర్త్ వీక్లోనూ సత్తా చాటుతోంది. సుప్రీమ్ హీరో సాయి ధరమ్ తేజ్ నటించిన 'విరూపాక్ష' మూవీ ఇప్పటి వరకూ ప్రపంచ వ్యాప్తంగా అన్ని ఏరియాల్లో కలుపుకుని రూ. 50 కోట్లకు దగ్గరలో షేర్ను వసూలు చేసింది. అలాగే వంద కోట్ల గ్రాస్ మార్కుకు కూడా చేరువగా వచ్చింది. తద్వారా సాయి ధరమ్ తేజ్ కెరీర్లోనే అత్యధిక కలెక్షన్లను సాధించిన చిత్రంగా ఈ సినిమా టాప్ రికార్డును నమోదు చేసుకుంది. 'విరూపాక్ష' ఫలితంతో చిత్ర యూనిట్తో పాటు సాయి ధరమ్ తేజ్ ఫ్యాన్స్ కూడా ఫుల్ ఖుషీగా ఉన్నారు. దీనికితోడు ప్రాణాపాయం నుంచి పోరాటం చేసి బయట పడిన ఈ మెగా హీరో.. ఇప్పుడు కెరీర్ బెస్ట్ హిట్ను అందుకోవడం ఎంతో మందికి ఆదర్శం అనే చెప్పాలి. ఇక నుంచి ఇలాంటి వైవిధ్యమైన చిత్రాలు చేస్తే సాయి తేజ్ టైర్ 1 హీరోల లిస్టులోకి వెళ్లినా ఆశ్చర్యం లేదు.

## కార్తీ "జపాన్" ప్రీపోన్ కాబోతుందా?




కోలీవుడ్ టాలెంటెడ్ హీరో కార్తీ హీరోగా నటించిన రీసెంట్ చిత్రం "సర్దార్" తో తాను సాలిడ్ కం బ్యాక్ అందుకోగా ఈ చిత్రం తెలుగులో కూడా భారీ హిట్ అయ్యింది. ఇక ఈ సినిమా తర్వాత తాను హీరోగా అనౌన్స్ చేసిన సినిమానే "జపాన్". కొత్త దర్శకుడు రాజు మురుగన్ అయితే తెరకెక్కిస్తున్న ఈ ఇంట్రెస్టింగ్ చిత్రం తో కార్తీ డిఫరెంట్ లుక్స్ లో అయితే కనిపిస్తున్నాడు. ఇక ఈ చిత్రాన్ని అయితే మేకర్స్ ఈ ఏడాది దీపావళి కానుకగా ఫిక్స్ చేసిన సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు ఈ రేస్ లో భారీ పోటీ నెలకొనగా మేకర్స్ ఈ రేస్ నుంచి తప్పుకొని సినిమాని ప్రీ పోన్ చేయనున్నట్టుగా తెలుస్తుంది. దీనితో ఈ సినిమా దీపావళి రేస్ నుంచి అయితే వినాయక చవితి కానుకగా రిలీజ్ చేయనున్నట్టుగా ఇప్పుడు తెలుస్తుంది. ఇక రీసెంట్ గానే శివకార్తికేయన్ నటిస్తున్న చిత్రం మహావీరుడు కూడా ప్రీ పోన్ అయ్యిన సంగతి తెలిసిందే.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989